TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం మార్చి 08, 2026 | సంపుటి :01 | సంచిక :49 | కరీంనగర్ | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల

96428 44456 | 97050 43131

## ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం



ఇజ్రాయెల్ తొలి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లి అలీ ఖమేనీ మృతి తీవ్ర సంచలనమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీపాటు ఆయన కొడుకుల్లో ఒకరు మృతి చెందినట్టు తొలి వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఆయన కుమారులు నలుగురు క్షేమంగా ఉన్నారు.

పేజి 2లో ▶

## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

**కంపెనీ లాభాల దృష్ట్యా జీతం 692 మిలియన్ డాలర్లకు పెంపు**



గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నాయకత్వంలో అల్ఫాబెట్ మార్కెట్ విలువ పైపైకి దూసుకెళుతోంది. కంపెనీ భారీ మొత్తంలో లాభాలు గడిస్తోంది. గతంలో 535 బిలియన్ డాలర్లు ఉన్న మార్కెట్ విలువ ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సుందర్ పిచాయ్‌కి అల్ఫాబెట్ శుభవార్త చెప్పింది. తాజాగా, భారీ మొత్తంలో ప్యాకేజీని ప్రకటించింది. ది ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం తెలిపిన వివరాల మేరకు.. పిచాయ్ ప్యాకేజీని రానున్న మూడేళ్లలో 692 మిలియన్ డాలర్లకు పెంచుతూ అల్ఫాబెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ 6,361 కోట్ల రూపాయలు. పేజి 2లో ▶

## టీమ్ఇండియా VS కివీస్..

**పొట్టి ఫార్మాట్‌లో ఎవరిది పైచేయి?**



టీ20 ప్రపంచకప్ 2026 తుదిపోరు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగిన టీమ్ఇండియా తడబడుతూనే ఫైనల్‌కు చేరుకుంది. అభిషేక్ శర్మ ఫామ్ లేమి, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తేలిపోతుండటం, శివమ్ దూబె బంతితో ధారాళంగా పరుగులివ్వడం వంటి సమస్యలు మన జట్టును వేధిస్తున్నాయి. పేజి 2లో ▶

## తెలంగాణలో 40 డిగ్రీలు దాటిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: మార్చి ప్రథమార్ధంలోనే తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్రంలో పలు చోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. గతేడాది కంటే ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చెప్పింది. చిన్న పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ ఏడాది అధిక వర్షపాతం, ఎక్కువ చలి తీవ్రత వల్లే ఎండలు అధికంగా ఉంటాయని పేర్కొంది.

# హింసను కోరిన ప్రేమపెళ్లి

- మహిళల రక్షణ సమాజం బాధ్యత
- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సీఎం రేవంత్



మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. పేజి 2లో ▶

## ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'..

**ఏపీ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్**



- లక్ష్యం: గంజాయి సరఫరాను అరికట్టడం మరియు రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షించడం.
- నిర్బంధ తనిఖీలు: రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. వందకు పైగా పోలీసు బృందాలు ఈ సోదాల్లో పాల్గొంటున్నాయి.
- హాట్ స్పాట్స్ గుర్తింపు: రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రవాణా మరియు విక్రయాలు జరిగే 849 హాట్ స్పాట్లను పోలీసులు గుర్తించారు.

# కీలక పరిణామం..

**భారీ లొంగుబాటు: మొత్తం 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు.**

# లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు

- ప్రాంతాల వారీగా: లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ (125 మంది) కు చెందిన వారు కాగా, తెలంగాణ నుంచి నలుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరు ఉన్నారు.
- కీలక నేతలు: మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి వంటి వారి గన్‌మెన్లు, అలాగే కంప్యూటర్ సిగ్నల్ ఆపరేటర్లు, పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు ప్రభుత్వానికి లొంగిపోయారు.
- ఆయుధాల అప్పగింత: మావోయిస్టులు మొత్తం 124 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.



2లో

## అక్రమ మద్యం..

**మౌనమే జగన్ సమాధానమా?: నారా లోకేశ్**



అమరావతి: గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం వేల కుటుంబాలను నాశనం చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అక్రమ మద్యం ద్వారా జగన్ అనుచరుల జేబుల్లో రూ.వేల కోట్లు చేరాయని ఆరోపణలు వచ్చాయన్నారు. రూ.కోట్ల నగదు లావాదేవీలకు సంబంధించి ఈడీ ఆధారాలను బయటపెట్టినట్లు గుర్తు చేశారు. ఈ ఆరోపణలపై ఏపీ ప్రజలకు జగన్ సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. 'సమాధానం చెప్పలేక.. మౌనమే జగన్ సమాధానమా' అని అన్నారు. ఇదేనా జగన్ 2019లో నిషేధం అమలు చేస్తానన్న హామీ వెనుక అసలు కథ అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## వైకాపాకు సేవతో ఆర్టీసీకి రూ.3.23 కోట్ల నష్టం



అమరావతి: వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ప్లీనరీకి, బీసీల సభకు పెద్దఎత్తున ఆర్టీసీ బస్సులను వినియోగించగా.. వాటికి పూర్తిస్థాయిలో అద్దె చెల్లించకుండా రాయితీలు పొందినట్లు బయటపడింది. పేజి 2లో ▶

## భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు

- ధరల పెంపు: చమురు సంస్థలు గృహ వినియోగ (14.2 కేజీలు) ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ. 60, కమర్షియల్ (19 కేజీలు) సిలిండర్‌పై రూ. 115 పెంచాయి.
- కారణం: పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పులే ఈ పెంపునకు కారణమని తెలుస్తోంది.



2లో

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 08, 2026

# సంపాదకీయం

## భారత్ నైతిక ఔన్నత్యం ఏమైనట్టు?

పశ్చిమాసియాలో కోటి మంది భారతీయులు జీవనోపాధి పొందుతున్నారు. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్ఘాన్, మధ్యాసియాకు సరుకుల రవాణా సదుపాయాలు కల్పించే ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు అభివృద్ధికి భారత్ పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం సమకూరుస్తోంది. అయినా పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ లక్ష్యాలను భారత్ అవకాశవాదంతో ఆమోదించిన దృష్ట్యా ఆ కీలక ప్రాంత వ్యవహారాలను ప్రభావితం చేయగల నైతిక పలుకుబడిని భారత్ కోల్పోయింది.
మరో యుద్ధం ప్రారంభమయింది. ప్రచండంగా ఉధృతమవుతోంది. ఈ సమర సంక్షోభ సూత్రకర్త ఇజ్రాయెల్ కాగా యుద్ధ ప్రణాళికను అమలుపరుస్తోన్న దేశం అమెరికా. ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలను అభివృద్ధిపరచుకున్నదని, అమెరికాపై దాడులకు సైతం సంసిద్ధమవుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ నూరిపోసింది. తక్షణమే యుద్ధ చర్య చేపట్టకపోతే ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడికి గురికావలసి ఉంటుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది. నిజమేమిటి? వర్గీకృత సమాచారం (జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత రహస్య విషయాలు) అందుబాటులో ఉన్న ఉన్నతస్థాయి అధికారులు అమెరికాకు ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడుల సంభావ్యతను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారని 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ తోడ్పాటుతో ఇరాన్‌కు వ్యతిరేకంగా పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించారు.
ఇరాన్ నుంచి అమెరికాకు అణ్వాయుధ దాడి ముప్పు అనేది ఒక పచ్చి అబద్ధం. గతంలో ఇరాక్‌కు వ్యతిరేకంగా ఇటువంటి నిరాధార వదంతుల ప్రచారం జరిగింది. నాటి ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్ సామూహిక జనహనన మారణాయుధాలను సమకూర్చుకున్నాడన్న ఆరోపణతో 2003లో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఆ దేశాన్ని ఆక్రమించుకున్నాడు. లిబియా నియంత గడాఫీ పెద్ద ఎత్తున పౌరులను హతమార్చేందుకు పథకాలు సిద్ధం చేసుకున్నాడనే ప్రచారం అమెరికన్ మీడియాలో జరిగింది. లిబియాలో సంక్షోభాన్ని నివారించేందుకు ఆ దేశంలో సైనిక జోక్యానికి 2011లో అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆదేశించారు. వెనెజువెలాలో 'పాలన మార్పు'కై మన్రో సిద్ధాంతాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ తలకెత్తుకున్నాడు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించేందుకు ఆ సిద్ధాంతాన్ని పశ్చిమాసియాకు కూడా వర్తింపజేశాడు.
గతంలో ఇరాక్, లిబియాలో, ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా సైనిక జోక్యాలు ఎంతమాత్రం చట్టబద్ధమైనవి కావు. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా మరో దేశంపై యుద్ధాన్ని ప్రకటించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లేదు. ఈ నిబంధన ప్రకారం ఇరాక్, లిబియా, ఇరాన్‌లో సైనిక జోక్యాలు పూర్తిగా అక్రమమైనవి. ఇటువంటి సైనిక జోక్యాలు ఐక్యరాజ్యసమితి అధికార పత్రం (చార్టర్)కు కూడా వ్యతిరేకమైనవి. ఈ సైనిక జోక్యాలు పూర్తిగా న్యాయవిరుద్ధమైనవి. ఒక సార్వభౌమిక దేశంలో పాలన మార్పునకు పూనుకునేందుకు మరే దేశానికీ అధికారం లేదు. మరో దేశంలో పాలన మార్పునకు పూనుకోవడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమైనది. ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యా చేస్తున్న యుద్ధం ఎంతగా న్యాయవిరుద్ధమైనదో, వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా కిడ్నాప్ చేయడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనది. ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీని, ఆయన సహచర నాయకులను ఇజ్రాయెల్ హతమార్చడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనదని మరి చెప్పనవసరం లేదు. ఖమేనీ మరణం పట్ల భారత్ ఆరు రోజుల తరువాత మాత్రమే సంతాపం వ్యక్తం చేసింది!ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగిస్తూ 'హమాస్ అనాగరిక దాడిలో ఆప్తులను కోల్పోయిన' ఇజ్రాయెలీ కుటుంబాలకు భారతదేశం తరపున సానుభూతి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలోను, ఆ తరువాత కూడా ఇజ్రాయెల్‌కు భారత్ బాసటగా ఉంటుందని' ఆయన ప్రకటించారు. అయితే గాజాలోని పాలస్తీనియన్ల ఆవాసాలను ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా మట్టుబెట్టి వేలాది కుటుంబాలను పూర్తిగా నిరాశ్రయులను చేసిన ఘోర చర్యలను ఆయన మాటమాత్రంగానైనా ఖండించలేదు. ఎటువంటి కవ్వింపు లేకుండానే హమాస్ పాల్పడిన దాడిలో 1219 మంది ఇజ్రాయెలీలు చనిపోయిన మాట వాస్తవమే. అయితే గాజాలో ఇజ్రాయెల్ సైనిక దాడుల్లో 70 వేల మంది పాలస్తీనియన్లు హతమారిపోయిన విషయాన్ని మోదీ ఎలా విస్మరించారు?
ప్రధాని మోదీ ఫిబ్రవరి 25న ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించారు. ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28న ప్రారంభమయింది. పలు అరబ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు చేసింది. ఇరాన్‌పై తమ సైనిక దాడులు మూడు లేదా నాలుగు వారాలు, ఇంకా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని ట్రంప్ ప్రకటించాడు. ఇజ్రాయెల్‌కు ఆయన పూర్తి మద్దతు నిస్తున్నారు. దీంతో ఆ యుద్ధం అరబ్ దేశాలకు వ్యాపించకుండా నిరోధించేందుకు పూనుకునే అవకాశం భారత్‌కు లేకుండా పోయింది. శాంతిసాధనకు అవసరమైన నైతిక అధికారాన్ని భారత్ కోల్పోయింది.
ఇరాన్‌లో పాలన మార్పును సాధించడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యంతోనే ఆ ఉభయ దేశాలు ఇరాన్‌పై యుద్ధానికి ఉపక్రమించాయి. అయితే ఒక దేశంలో పాలన ఎంత ఘోరంగా ఉన్నప్పటికీ బల ప్రయోగంతో ఆ పాలనను మార్పు చేసేందుకు మరో దేశానికి ఎటువంటి హక్కూ ఉండదు. ఒక దేశంలో పాలన మార్పునకు మరో దేశం పూనుకోవడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధం. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా--ఇజ్రాయెల్‌లు చేస్తున్న వాదనల ప్రకారం చూస్తే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 50కు పైగా దేశాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను మార్చవలసి ఉంది. ఇదెలా సాధ్యం? అసలు ఆ దేశాలలో అధికారంలో ఉన్న నియంతలు అమెరికాకు విశ్వసనీయ స్నేహితులే. వారిలో ఒక్కరూ అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించేవారు కానేకాదు.
జూన్ 2025లో ఇజ్రాయెల్ ప్రోద్బలంతో అమెరికా ఇరాన్‌కు వ్యతిరేకంగా 'మిడ్ నైట్ హ్యామర్' పేరిట సైనిక దాడులకు పూనుకున్నది. పన్నెండు రోజుల పాటు ఆ దాడులను కొనసాగించి, విరమించిన అనంతరం 'ఇరాన్‌లో అణ్వాయుధాల అభివృద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. అది నిజమైతే ఇరాన్ అణ్వాయుధాలను ఎలా సమకూర్చుకున్నది? శుద్ధి చేసిన యురేనియం నిల్వలను ఎలా పెంపొందించుకున్నది? అమెరికాకు ముప్పుగా ఎలా పరిణమించింది? అంతేకాదు, శుద్ధి చేసిన యురేనియం నిల్వ చేసుకోబోమని, ఎట్టి పరిస్థితులలోను అణ్వాయుధాల అభివృద్ధికి పూనుకోబోమని ఇరాన్ విస్పష్టంగా చెప్పిందని ఇరాన్--అమెరికాల మధ్య మధ్యవర్తిత్వం నెరపుతున్న ఒమన్ ప్రకటించింది. రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లవ్రోవ్ ఒక ముఖ్యమైన ప్రశ్న అడిగారు: 'ఇరాన్‌లో అణ్వాయుధాలు ఉన్నాయనేందుకు రుజువులు ఏవి, ఎక్కడ ఉన్నాయి?' అమెరికా గతంలో ప్రారంభించిన కొన్ని యుద్ధాల వలే ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధం కూడా అబద్ధాల ఆధారంగానే ప్రారంభమయింది, సందేహం లేదు.
ఇరాన్, ఇజ్రాయెల్‌లు పరస్పరం బద్ధ శత్రువులు. ఇజ్రాయెల్‌కు ఇరాక్, లిబియాల నుంచి ఎటువంటి ముప్పు వాటిల్లని భద్రమైన పరిస్థితులను అమెరికా కల్పించింది. సౌదీ అరేబియాతో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందం కుదుర్చుకున్నది. కనీసం కొంత కాలమైనా సౌదీతో శాంతి సుస్థిరంగా ఉండవచ్చు. ఇప్పుడు ఇరాన్ నుంచి మాత్రమే ఇజ్రాయెల్‌కు ప్రమాదం ఎదురయ్యే అవకాశమున్నది. ఈ కారణంగానే ఇరాన్‌లో పాలన మార్పునకు పూనుకునేలా అమెరికాను ఇజ్రాయెల్ ప్రోత్సహించింది. అయతొల్లా ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూల్చివేసి కొత్త పాలకులను తీసుకురావడం ద్వారా ఇరాన్‌ను పూర్తిగా దాసోహం చేసుకోవాలని అమెరికాను ఇజ్రాయెల్ ఒత్తిడి చేసింది. ఇదొక అసంగత సిద్ధాంతం, ఒక ప్రభుత్వ పాలన ఎంత నరకప్రాయంగా ఉన్నప్పటికీ, ఆ పాలనను మార్చివేసే హక్కు పూర్తిగా ఆ దేశ ప్రజలదేగానీ మరో దేశానికి ఎంత మాత్రం ఉండదు.
ఇరాన్‌పై తమ దాడులు అసాధారణంగా విజయవంతమవుతున్నాయని అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రకటిస్తున్నాయి. ప్రముఖ ఇజ్రాయెలీ పాత్రికేయుడు అలొన్ మిజ్రాహి ఆ ప్రకటనలతో విభేదించారు. 'ఇది నిస్సైనిక యుద్ధం. యంత్రాలు

## కీలక పరిణామం..

## లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో లొంగిపోయారు. మొత్తం 4 బస్సుల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకున్న మావోయిస్టులు మొత్తం 124 ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన వారిలో 125 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారుకాగా.. నలుగురు తెలంగాణ, ఒకరు ఏపీకి చెందిన వారున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ స్టేట్ కమిటీ ఇక లేదని ఆయన స్పష్టం చేశారు.
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన సూచన మేరకు మావోయిస్టులు ఒక్కొక్కరుగా లొంగిపోతున్నట్లు డీజీపీ తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు స్టేట్ కమిటీ, 10మంది డివిజినల్ కమిటీ, 40మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం ప్రభుత్వం ఎదుట సరెండర్ అయినట్లు తెలుస్తోంది. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి గన్‌మెన్లు ఉన్నారు. వారితోపాటు మావోయిస్టు పార్టీలోని కంప్యూటర్ సిగ్నల్ ఆపరేటర్లు, పీఎల్‌జీఏకు చెందిన బెటాలియన్ లొంగిపోయింది.

## ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'..

## ఏపీ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి
అమరావతి: ఏపీ వ్యాప్తంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. పలు జిల్లాల్లో వందకు పైగా బృందాలతో సోదాలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. నివాస ధ్రువీకరణ పత్రాలనూ తనిఖీ చేస్తున్నారు. అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాలపై దృష్టి సారించారు. ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'లో భాగంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.
గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రధాన లక్ష్యమని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 100 చోట్ల ఆపరేషన్ వజ్రప్రహార్ కార్డెన్ సెర్చ్ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సరఫరా జరిగే 849 హాట్ స్పాట్స్ గుర్తించాం. వీటికి అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు కొనసాగుతాయి" అని ఐజీ చెప్పారు.

## వైకాపాకు సేవతో

## ఆర్టీసీకి రూ.3.23 కోట్ల నష్టం

మొదటి పేజీ తరువాయి
దీనివల్ల ఆర్టీసీ రూ.1.66 కోట్ల మేర నష్టపోగా, జీఎస్టీ వసూలు చేయకపోవడంతో ప్రభుత్వం రూ.1.57 కోట్లు కోల్పోయింది. శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టిన కాగ్ నివేదికలో ఈ విషయాలు వెలుగుచూశాయి.




2022 జులైలో గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించిన పార్టీ ప్లీనరీకి వైకాపా వివిధ జిల్లాల నుంచి 1,823 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. వీటికి ప్రత్యేక ఛార్జీలు వసూలు చేయాల్సి ఉండగా ఆర్టీసీ అధికారులు సాధారణ ఛార్జీలే వసూలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా 10 శాతం రాయితీ కూడా ఇచ్చారు. దీంతో సంస్థ రూ.75 లక్షలు నష్టపోయింది. ప్రత్యేక బస్సులపై వసూలు చేయాల్సిన 18 శాతం జీఎస్టీని రాబట్టకపోవడంతో ప్రభుత్వానికి రూ.72 లక్షల మేర నష్టం వాటిల్లింది.
బీసీల మహాసభకూ ఇంతే..: వైకాపా 2022 డిసెంబరులో విజయవాడలో నామినేటెడ్ ప్రతినిధులతో బీసీ మహాసభ నిర్వహించింది. దీనికి జిల్లాల్లో 1,439 బస్సులను తీసుకున్నారు. వీటికి కూడా ఆర్టీసీ ప్రత్యేక ఛార్జీల బదులు సాధారణ ఛార్జీలే వసూలు చేసింది. దీనివల్ల ఆర్టీసీకి రూ.91 లక్షలు, జీఎస్టీ రాబట్టకపోవడంతో ప్రభుత్వానికి రూ.85 లక్షల నష్టం వాటిల్లింది. మొత్తంగా రెండు సందర్భాల్లో ఆర్టీసీ రూ.1.66 కోట్లు, ప్రభుత్వం జీఎస్టీ రూపంలో రూ.1.57 కోట్లు నష్టపోయాయి.
ప్రమాద క్లెయిమ్‌ల మొత్తాన్నీ వసూలు చేయలేదు
ఆర్టీసీలో అద్దె బస్సులు ప్రమాదానికి కారణమైతే.. బాధితులకు యాక్సిడెంట్ క్లెయిమ్‌లను అద్దె బస్సు యజమానే చెల్లించాలి. ఆర్టీసీ చెల్లిస్తే, ఆ మొత్తాన్ని అద్దె బస్సు యజమాని నుంచి రికవరీ చేయాలి. ఇలా వివిధ ప్రమాద కేసులకు సంబంధించి మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్‌లో ఆర్టీసీ రూ.1.58 కోట్ల డిపాజిట్ చేసినా సంబంధిత అద్దె బస్సుల యజమానుల నుంచి వసూలు చేయలేదు. దీనివల్ల వడ్డీ రూపంలో కూడా ఆర్టీసీ రూ.76 లక్షలు కోల్పోయింది.

## భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు

మొదటి పేజీ తరువాయి
దిల్లీ: దేశంలో వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ.115 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. దీంతో హైదరాబాద్‌లో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.965కి చేరింది. ఉజ్వల్ పథకం ద్వారా అందించే సిలిండర్ ధరల్లో మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలోనే ధరలు పెరిగినట్లు తెలుస్తోంది.

ప్రధాన నగరాల్లో కొత్త ధరలు ఇలా..
(గృహ వినియోగ సిలిండర్..14.2కేజీ)
దిల్లీ - రూ.913
ముంబయి - రూ 912.50
కోల్‌కతా - రూ. 939
చెన్నై - రూ.928.50
హైదరాబాద్- రూ.965
వాణిజ్య సిలిండర్ ధరలు ఇవి (19కేజీ)..
దిల్లీ - రూ.1883
ముంబయి - రూ.1835
కోల్‌కతా - రూ.1990
చెన్నై - రూ.2043
హైదరాబాద్- రూ.2,105.50



## ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

మొదటి పేజీ తరువాయి
ఇందుకు సంబంధించిన ఫోటోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఖమేనీ మరణించినప్పటికీ ఆయన నలుగురు కొడుకులైన ముస్తాఫ్ ఖమేనీ, మొజ్తబా ఖమేనీ, మసూదు ఖమేనీ, మెయిసమ్ ఖమేనీలు సురక్షిత ప్రాంతంలో ఉన్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. వారి ఫోటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఖమేనీ మృతి తర్వాత సుప్రీం లీడర్ ఎంపిక కోసం అన్వేషణ జరుగుతున్న తరుణంలో ఫోటోలు విడుదల కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖమేనీ తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ రహస్యంగా ఉంచేవారు. అరుదుగా మాత్రమే ఆయన తన భార్య, కుమారులతో కనిపించే వారు. క్రియాశీలక రాజకీయాలకు కుమారులను దూరంగా ఉంచేవారు. ఆయన కుటుంబంలోని ఒకరిద్దరు మాత్రమే రాజకీయాల్లో ప్రభావం కనబరచే వారని చెబుతుంటారు. ఖమేనీ భార్య మన్సూరే ఖోజస్తే బాఘెర్జాదే ఎప్పుడూ ప్రచారానికి దూరంగానే ఉండేవారు. ఇరాన్‌లోని ఓ ప్రముఖ వ్యాపారి కుటుంబంలో 1947లో ఆమె జన్మించారు. 1964 ఖొమేనీని వివాహమాడారు. ఇరాన్‌లోని తలెత్తిన ఇస్లామిక్ విప్లవంతో సహా ఇరాన్ రాజకీయ చరిత్రలో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పడల్లా ఖమేనీకి ఆమె బాసటగా నిలిచారు. ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడల్లో ఖమేనీ మరణించడంలో ఆయన కుటుంబం భవిష్యత్తు, ప్రతీకార చర్యలకు దిగే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో ఖమేనీ స్థానంలో ఎవరు వచ్చినా వాళ్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ప్రభుత్వం నియమించిన ఏ నాయకుడినైనా నిస్సందేహంగా అంతం చేస్తామని హెచ్చరించారు. ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టేది లేదన్నారు. ఈ క్రమంలోనే ఖమేనీ రెండో కుమారుడు మజ్తబాను తమ సుప్రీం నేతగా ఇరాన్ అసెంబ్లీలోని కీలక నేతలు ఎన్నుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.

## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

మొదటి పేజీ తరువాయి
692 మిలియన్ డాలర్లలో పిచాయ్ జీతం
కేవలం 2 మిలియన్ డాలర్లు మాత్రమే. మిగిలినదంతా పనితీరు ఆధారిత స్టాక్స్ , పరిమిత స్టాక్స్ రూపంలో ఉండనుంది. పిచాయ్‌కి ఇచ్చే పనితీరు ఆధారిత స్టాక్స్ విలువ 126 మిలియన్ డాలర్లుగా ఉంది. పరిమిత స్టాక్స్ ద్వారా పిచాయ్ 84 మిలియన్ డాలర్లు అందుకోనున్నారు. అల్ఫాబెట్ అనుబంధ సంస్థలు వ్యోమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన షేర్స్.. వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను యజమాన్యం కేటాయించింది. పిచాయ్ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతోటే ప్యాకేజీ భారీగా పెంచినట్లు అల్ఫాబెట్ బోర్డ్ పేర్కొంది. కాగా, 53 ఏళ్ల సుందర్ పిచాయ్ 2004లో అల్ఫాబెట్‌లో ఉద్యోగంలో చేరారు. క్రోమ్‌ను అభివృద్ధి చేయటంలో కీలక పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి గూగుల్ సీఈఓ స్థానానికి చేరుకున్నారు.

## టీమ్ఇండియా VS కివీస్..

## పొట్టి ఫార్మాట్‌లో ఎవరిది పైచేయి?

మొదటి పేజీ తరువాయి

సెమీస్‌లో భారీ స్కోర్ చేసినా.. ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా కేవలం 7 పరుగుల తేడాతో మాత్రమే గెలిచింది. ఇది భారత శిబిరాన్ని కలవరపాటుకు గురి చేస్తోంది. మరోవైపు సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై భారీ విజయంతో న్యూజిలాండ్ రెట్టించిన ఉత్సాహంతో ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో పొట్టి ఫార్మాట్‌లో ఈ ఇరు జట్ల గత ప్రదర్శనలు ఎలా ఉన్నాయో ఓ సారి చూద్దాం..!

**టీ20ల్లో టీమ్ఇండియాదే పైచేయి!**

భారత్, కివీస్ ఇప్పటి వరకు 30 టీ20ల్లో ముఖాముఖి తలపడ్డాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌లు గెలిస్తే, న్యూజిలాండ్ 11 మ్యాచుల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది.
స్వదేశంలో టీమ్ఇండియా 11 మ్యాచుల్లో గెలిస్తే.. కివీస్ 4 టీ20ల్లో విజయం సాధించింది.
న్యూజిలాండ్ గడ్డపై భారత్ 7, భారత గడ్డపై న్యూజిలాండ్ 5 మ్యాచుల్లో సత్తా చాటింది. తటస్థ వేదికల్లో కివీస్ 2 మ్యాచ్‌లు గెలిచింది.
టీ20 వరల్డ్ కప్ టోర్నీలో ఇలా..
టీ20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకు ఈ జట్లు మూడు సార్లు తలపడ్డాయి. ఆ మూడు సందర్భాల్లోనూ విజయం కివీస్‌దే.
న్యూజిలాండ్‌పై భారత్ ఒక మ్యాచ్‌లో అత్యధికంగా 180, అత్యల్పంగా 79 పరుగులు చేసింది.
టీమ్ఇండియాపై న్యూజిలాండ్ అత్యధికంగా 190, అత్యల్పంగా 111 రన్స్ చేసింది.
టీ20 ప్రపంచకప్‌లో ఇలా కివీస్ జట్టు.. టీమ్ఇండియాపై ఇప్పటి వరకు స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. అయితే ఈసారి ఫైనల్‌లో భారత్ గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని టీమ్ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు. అలాగే భారత్ వరుసగా రెండు సార్లు టైటిల్ నెగ్గి రికార్డు సృష్టించాలని ఆకాంక్షిస్తున్నారు.

## హింసను కోరిన ప్రేమపెళ్లి

మొదటి పేజీ తరువాయి
సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే,ఏపి కన్వీనర్ నల్లమిల్లి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/ఢిల్లీ):**
కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ఏపీ కన్వీనర్ గా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని నియమితులైన సంగతి విదితమే.కాగా శనివారం దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో



ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఏపికి ఐదుగురు సభ్యులు ఉండే కమిటీ కి ఎమ్మెల్యే నల్లమిల్లి కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు.స్పెషల్ రివిజన్ ఇంటెన్సివ్ అనేది ఓటర్ల జాబితాకు సంబంధించిన అనేక అంశాలతో కూడుకున్నది.

# నితిన్ నబిన్ కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/ఢిల్లీ);**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ జె ఆర్ సి కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 న జరగబోయే అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని, పాణ్యం ఎమ్మెల్యే,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు జనార్దన్ రెడ్డి వివాహ వేడుకకు నితిన్ నబిన్ ను ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.శనివారం ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి ఎల్ సంతోష్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి వివాహ శుభలేఖ అందించారు.





# వేడుకగా సూర్య విక్రమాదిత్య - సాక్షి ల వివాహమహోత్సవం



**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 07:**
శంషాబాద్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య - సాక్షి ల వివాహ వేడుక అత్యంత వైభవోపేతంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, వివిధ పార్టీల నేతలు, శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, సిరిసిల్ల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ గణేష్ గౌటే తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సూర్య విక్రమాదిత్య - సాక్షి లకు వివాహమహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెల్లూరు మున్సిపల్ అధికారులు వార్నింగ్.

**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
నెల్లూరు నగరంలో రూ.44 కోట్ల పన్ను బకాయిలు పేరుకుపోవడంతో మున్సిపల్ అధికారులు సీరియస్ అయ్యారు. మార్చి 31 డెడ్ లైన్ కావడంతో, సుమారు 14,300 మంది మొండి బకాయిదారులకు లోక్ అదాలత్ నోటీసులు జారీ చేస్తున్నారు. గత ఏడాదిలా 50% రాయితీ వస్తుందని ఆశించి పన్ను ఆపేయవద్దని, అలా చేస్తే ఇంటి నల్లా కనెక్షన్లు తొలగిస్తామని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భారీ బకాయిలు ఉన్న హోటళ్లు, మాల్స్, ఇండస్ట్రీలపై నిఘా పెట్టారు.



# కాకినాడలో 11 న వైఎస్ఆర్ సిపి ఎస్సీ విభాగ రాష్ట్రస్థాయి సమావేశం:సాంబత్తుల చంటి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పెదపూడి):**
వైఎస్ఆర్సిపి ఎస్సి విభాగం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 11 న కాకినాడ సూర్య కళామందిరంలో జరగనుందని సమావేశానికి అనపర్తి నియోజకవర్గం నుంచి ఎస్సి నాయకులు భారీగా తరలి రావాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి పిలుపునిచ్చారు. కాకినాడ సూర్య కళామందిరంలో ఉదయం 8 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కీలక సమావేశం ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల నుంచి ఎస్సీ విభాగ నాయకులు హాజరు కావడం జరుగుతుందని చంటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు అన్ని జిల్లాల నుండి ఎస్సీ విభాగ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఉన్నారని ఆయన చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిలు, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు పాల్గొంటారని చంటి ఈ సందర్భంగా తెలిపారు.



కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గాల అభ్యున్నతికి విరుద్ధంగా ఉన్నాయని సాంబత్తుల చంటి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సి వర్గాలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలు చేశారని చంటి చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం వైసీపీ ముందుంటుందని ఆయన అన్నారు. అన్ని జిల్లాల నుండి ఎస్ విభాగ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు సాంబత్తుల చంటి పిలుపునిచ్చారు.

# కొండను తవ్వి ఎలకను పట్టారా..?

» అవినీతి నిరోధక శాఖ అధికారుల పై ప్రశ్నల వర్షం.
» శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి లో ఏసీబీ తనిఖీలు
» టౌన్ ప్లానింగ్ పైనే ప్రత్యేక దృష్టి
» అక్రమ నిర్మాణాల పై నిఘా
» అవినీతి ఆరోపణలపైన ఫిర్యాదుల వెల్లువ

**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది... అవినీతి నిరోధక శాఖ అధికారుల పనితీరు... శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అవినీతి నిరోధక శాఖ అధికారులు చేపట్టిన తనిఖీలలో ఏమే రా అవినీతి జరిగిందో ఎక్కడ కూడా పత్రిక కు వెల్లడించకపోవడంతో పలు ఆరోపణలతోపాటు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్కడ దాడులు నిర్వహించిన అవినీతి నిరోధక శాఖ చేపట్టిన తనిఖీల వివరాలు వెంటనే వెల్లడించే అధికారులు శేర్లింగంపల్లి జిహెచ్ఎంసి లో తనిఖీలు నిర్వహించారు. ఎన్ని అక్రమ నిర్మాణాలు వెలిశాయి ...ఏ మేర అవినీతి జరిగింది... ఎక్కడ కూడా వివరాలను వెల్లడించలేదు... జోనల్ పరిధిలో 450 నోటీసులు జారీ చేశారు వాటి వివరాలు గొప్పగా ఉంచడం మరి వేళ్ళల్లో అక్రమ నిర్మాణాలు జరిగినప్పటికీ 450 నోటీసులు జారీ చేయడం పట్ల అధికారుల పనితీరుకు అవినీతి దర్పణం పడుతుంది.

**మిగతా నిర్మాణాలు సక్రమమేనా...!?**

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సాధారణ



తనిఖీల్లో భాగంగా అన్ని విభాగాలను పరిశీలించినప్పటికీ, టౌన్ ప్లానింగ్ విభాగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం.
సర్కిల్-49 పరిధిలోని పలు విభాగాలపై తనిఖీలు చేపట్టిన ఏసీబీ బృందం ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగంలోని పత్రాలు, ఫైళ్లను పరిశీలించింది. ఈ విభాగానికి ముఖ్య అధికారిగా ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకలాపాలపై గత కొంతకాలంగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తోంది.
ఇటీవలి కాలంలో పలు పత్రికల్లో వస్తున్న వరుస కథనాలు, అలాగే బాధితుల నుంచి అందిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. నిర్మాణ అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు వంటి అంశాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు ఫైళ్లు, రికార్డులు, కంప్యూటర్ డేటాను సేకరించినట్లు తెలిసింది.
ఈ దాడుల సందర్భంగా సర్కిల్-49లోని అన్ని విభాగాల పనితీరును కూడా అధికారులు పరిశీలించారు. అయితే టౌన్ ప్లానింగ్ విభాగంలో నిర్వహించిన తనిఖీలు ఎక్కువసేపు కొనసాగినట్లు అక్కడి అధికార వర్గాలు వెల్లడించారు.
ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ, తనిఖీల్లో లభించిన ఆధారాలపై పూర్తి వివరాలను శనివారం వెల్లడిస్తామని స్పష్టం చేశారు.. తనిఖీలు చేపట్టిన వెంటనే ఎందుకు వెల్లడించలేదని ఏసీబీ అధికారులపై పులువృధ్వజమెత్తుతున్నారు అవినీతిని నిరోధించవలసిన అధికారులే గోప్యంగా ఉంచడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అవినీతి జరిగిందని తమ వద్దకు వస్తే ఆ అధికారులే తప్పుదు మార్గంలో వెళితే ఎవరికి చెప్పాలని స్థానికంగా ప్రజల నుండి సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని అందువల్లనే అవినీతి నిరోధక శాఖ తప్పించుకుని ఎందుకు వెల్లిందని మండిపడుతున్నారు.శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించరు. డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఐదు బృందాలు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్, బయోడైవర్సిటీ విభాగాలలో తనిఖీలు చేస్తురు. అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో వైఫల్యం, అవినీతి ఆరోపణలపై ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి, వివరణ పేరుతో బేరసారాలు ఆడుతూ, వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదులున్నాయి. పది నెలల్లో 450 నోటీసులు జారీచేయహరు. వాటి పైన చర్యలు ఎందుకు తీసుకోలేదు. అన్న కోణంలో అధికారులకు ప్రశ్నల వర్షంతో ఉక్కిరిబిక్కిరి చేశారు. చర్యలుతీసుకోకపోవడంపై అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులపై ఏమిరా వేటు వేస్తారో వేచి చూడాల్సిందే

# శిల్పారామం లో "పీఎం విశ్వకర్మ ట్రేడ్ ఫెయిర్"

» ఎం.ఎస్.ఎం.ఈ అధికారులు...

**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి :**
ఎంఎస్ఎంఈ అభివృద్ధి మరియు సౌకర్యాల కార్యాలయం ( ఎం ఎస్ ఎం ఈ - డి ఎఫ్ ఓ ), హైదరాబాద్, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ కళాకారుల ప్రయోజనార్థం మూడు రోజుల పీఎం విశ్వకర్మ ట్రేడ్ ఫెయిర్ ను మార్చి 6 నుండి 8, 2026 వరకు హైదరాబాద్‌లోని శిల్పరామం ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ విలేజ్, మాధాపూర్ లో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు:
సి. ఎస్. ఎస్. రావు సంయుక్త సంచాలకులు, ఎంఎస్ఎంఈ సతీష్ రెడ్డి, ఆర్డీఎస్ఎస్డీసీ సురేష్ బాబు సంయుక్త సంచాలకులు, ఎన్ఎస్ఐసీ ఎస్. వి. దశరథ్ కార్యక్రమ సమన్వయకర్త ప్రముఖులు సంప్రదాయబద్ధంగా దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ



కార్యక్రమానికి ఎం ఎస్ ఎం ఈ - డీఎఫ్ఓ హైదరాబాద్ సంయుక్త సంచాలకుడు సి. ఎస్. ఎస్. రావు, రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ శిక్షణ అధికారి సతీష్ రెడ్డి, అలాగే ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ కళాకారులు మరియు పాల్గొనేవారు కూడా పాల్గొన్నారు.ప్రదర్శనను ప్రముఖులు అధికారికంగా




ప్రారంభించారు. ఈ ట్రేడ్ ఫెయిర్‌లో మొత్తం 50 స్టాళ్లు ఏర్పాటు చేశారు. వీటిలో వడ్రంగి పని (కార్పెంట్రీ), బంగారు పనితనం (గోల్డ్‌స్మిత్), కుండల తయారీ (పాటరీ), బుట్టల నేసడం (బాస్కెట్ వీవింగ్), దర్జీ పని (టైలరింగ్), బొమ్మలు మరియు ఆట వస్తువుల తయారీ, పూలమాలల తయారీ వంటి సంప్రదాయ వృత్తులకు చెందిన పీఎం విశ్వకర్మ కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చూపించి విక్రయించే అవకాశం పొందారు.ఈ కార్యక్రమాన్ని ఎం ఎస్ ఎం ఈ- డీఎఫ్ఓ హైదరాబాద్ సహాయ సంచాలకుడు ఎస్. వి. దశరథ్ సమన్వయం చేశారు.

# అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండ దయానంద్

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 07:**
అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏ.ఐ.ఎఫ్.బి) తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా కొండ దయానంద్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుందని ఏ.ఐ.ఎఫ్.బి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ ప్రకటించారు. హైదరాబాద్, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయంలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశం శనివారం ఎం. జావేద్ లతీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం. జావేద్ లతీఫ్ మాట్లాడుతూ ఏ.ఐ.ఎఫ్.బి రాజ్యాంగంలో లేని కన్వీనర్ పోస్టును రాష్ట్ర కమిటీ అనుమతి లేకుండా జాతీయ ప్రధాన కార్యదర్శి జె. దేవరాజన్ ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ప్రకటించారని, పార్టీ రాజ్యాంగంలో లేని ఈ కన్వీనర్ పోస్టును రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి రద్దు చేయడం



జరిగిందన్నారు. మెజారిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు ?ఏ.ఐ. ఎఫ్. బి. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా. కొండా దయానంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, గత రాష్ట్ర మహాసభల్లో ఎన్నికైన రాష్ట్ర కమిటీ యాదవిధిగా కొనసాగుతుందని తెలిపారు. అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తుందని, ఇటీవలే రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఒక ఉదాహరణ అని అన్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండ దయానంద్ తోపాటు పార్టీ నేతలంతా కలసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ ఎం. జావేద్ లతీఫ్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టంగూరి బుచ్చి రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి కె. నరేందర్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ మూర్తి , నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు పరంగి రాము, సాగి అజిత్ కుమార్ రావు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి శేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాగి అజిత్ కుమార్ రావు, లు పాల్గొన్నారు.

# మహిళలకు సమాన అవకాశాలు అవసరం

» శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 07:**
జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్నింటిలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణగూడ లోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లంకా భవానీ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పమ్మి సునీత ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ..






మహిళల్లో ప్రతిభావంతులైన వారు చాలా ఉన్నారని, వారికి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలిసన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారతతోనే వారి సమస్యలు పరిష్కారం కాగలవని, స్త్రీలు శక్తివంతులైనప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. మహిళలు అబలలు కాదని వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను నేటి విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబంతో పాటు రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక జీవన విధానంలో మహిళలకు బాధ్యతలు పెరుగుతున్నాయని, మహిళలను అర్థం చేసుకుని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. గీతా ప్రకాష్ నాయుడు, పి.శిరీష, మట్టే వినోద, భారతి కల్యాణ్ దుర్గ, గీత, జి. వేంకటేశ్వర్లు, కేశిరాజు కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి ...

» పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం ‘ స్టాండ్ విత్ హర్ ’ అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలనీ పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.
తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్టాండ్ విత్ హర్ అనే విన్నూత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్ కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం



మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయని, ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నమని, రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం అన్నారు. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగే కీలకం. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంతోనే ఇవన్నీ నెరవేరుతాయి అన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ లో విద్యుత్ తో పలు ఇళ్లల్లో టీవీలు ఫ్రిజ్లు నీలా మోటర్లు దగ్ధం

**భారతీయ వెలుగు 7**
శంకర్పల్లి మున్సిపల్ లో 15 వార్డులో శిశు మందిర్ స్కూల్ పక్కన ఉన్న ట్రాన్ఫర్ లో విద్యుత్ హెచ్చుతగ్గుదల కారణంగా పలు ఇళ్లల్లో టీవీలు ఫ్రిజ్లు లైట్ బుగ్గలు నీళ్ల మోటర్లు కాలిపోయినాయి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు ఇండ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫారము తక్షణమే తీయాలని కాలనీవాసులుప్రజలు కోరుకుంటున్నారు



# డప్పు కొట్టిన ఎర్రబెల్లి సతీష్ రావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తన అభిమాన నాయకుడు బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాకతో ఉత్సాహంతో తన అభిమానుల,నాయకుల మధ్య డప్పు కొట్టి కార్యకర్తల జోష్ పెంచిన శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు...



# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని
## – జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించాలి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/మార్చి:7,**
ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించాలని అన్నారు. ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ఆర్ఐ) లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ, లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూతు స్థాయి అధికారుల పనితీరు పై జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు మ్యాపింగ్ ప్రత్యేక పై విధి విధానాలను సూచించారు. పది రోజుల్లోగా 80% పైగా లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. బూతు స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విధుల పట్ల నిర్లక్ష్యం



వహిస్తే చర్యలు తప్పవనే విషయాన్ని తెలియజేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారుల తో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో బూతు స్థాయి అధికారులను ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.
జిల్లాలో ఇప్పటి 64.29 శాతం మ్యాపింగ్ చేపట్టడం జరిగిందని, పది రోజుల్లో బూతు స్థాయి అధికారులు పట్టణ, గ్రామ స్థాయిలలో మెరుగ్గా పనిచేసి నట్లయితే 90 శాతం మ్యాపింగ్ అవుతుందని, దీనిపై తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, డిడబ్ల్యు ఓ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, డిపిఓ జయసుధ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

– ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
– నవాబ్ పేట్ ఎస్ఐ జి. పుండ్లిక



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:7,**
గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.నవాబ్ పేట్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి సమయంలో మైతభ్ ఖాన్ గూడ గ్రామం సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిందని సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించడం జరిగిందని, మృత్యురాలి వయసు సుమారు 70 సంవత్సరాల వరకు ఉంటుందని మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరీలో భద్ర పరిచినట్లు పేర్కొన్నారు. ఎవరైనా గుర్తుపడితే నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ 8712670039 నెంబర్ కి సమాచారం అందించాలని నవాబుపేట ఎస్ఐ కోరారు.

# సమాజ అభివృద్ధి --మహిళా సాధికారత తోనే సాధ్యం.

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 07:**
మహిళా సాధికారత సాధించకుండా దేశ ప్రగతిని ఊహించలేమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.
మహిళలను గౌరవించని సమాజం పురోగతి సాధించలేదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు డాక్టర్ దుండ్ర కుమారస్వామి అన్నారు.
శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైటెక్ సిటీ సైబర్ గేట్వే లో బ్లిస్ వర్క్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు పురస్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
కార్యక్రమంలో డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్యఅతిథిగా, కార్యక్రమం ప్రధాన నిర్వాహకుడిగా దుండ్ర కుమారస్వామి విశిష్ట అతిథిగా, ఆర్పి పట్నాయక్, వివిధ రంగాల చెందిన ప్రముఖులు , డాక్టర్ వినయ్ పాండురంగ తదితరులు డాక్టర్ హరికుమార్
అతిథులుగా పాల్గొన్నారు.
కార్యాలయంలో ఘనంగా ఉత్సవం నిర్వహించబడింది.



ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న 25 మంది మహిళా మూర్తులకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ, సనాతనంగా మహిళలను గౌరవించడం కొనసాగుతున్నప్పటికీ ఆధునిక వ్యవస్థలో క్రైమ్ రేటు పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్త్రీల పట్ల ఆందోళన కలిగించే సంఘటనలు పెరిగాయని ఎన్సీఆర్బీ నివేదికలో పేర్కొనబడడం విచారకరమని అన్నారు. ఈ పరిణామాలు సమాజానికి మంచిది కాదని ఆయన అన్నారు.
జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి జరిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, దేశం కూడా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.
ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్. పి. పట్నాయక్ ప్రసంగిస్తూ, స్త్రీ తల్లిగా, అమ్మమ్మగా వివిధ రూపాలలో మన జీవితాల్లో ఉండే అనుభూతి ఎంతో మాధుర్యమైనదని అన్నారు. స్త్రీని గౌరవించడంలో తల్లిని చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధావాణి, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భాటియా, విద్యాసంస్థల అధినేత మేఘన, ప్రముఖ సినీనటి కైరా అద్వానీ, సింగర్ మమత, డాక్టర్ రమాదేవి, ప్రొఫెసర్ రేఖా దయాల్, శశిబాల రామ్మోహన్ రావు, ప్రముఖ రచయిత్రి పవిత్ర సింధూరన్, ప్రముఖ తమిళ నటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివితే పదిలో మంచి ఫలితాలు

– పటాలపై పట్టు అవసరం :పాండు నాయక్

**భారతీయ వెలుగు, యాచారం, మార్చి 07 :**
పదో తరగతి పరీక్షల్లో సామాజిక శాస్త్రంలో మంచి ఫలితాలు సాధించాలంటే పటాలపై అవగాహన పెంపొందించుకోవాలని గురుకుల పాఠశాల సీనియర్ సామాజిక శాస్త్ర అధ్యాపకులు కె. పాండు నాయక్ తెలిపారు. సామాజిక శాస్త్ర పటాలలో ప్రదేశాలను గుర్తించడం పై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక జిల్లాలు, దేశ పటంలో నదులు, సముద్రాలు, పీఠభూములను గుర్తించే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు.చరిత్ర, ఆర్థిక వ్యవస్థపై అవగాహన అవసరం



ప్రపంచ పటంలో అమెరికా, ఇరాన్, పశ్చిమ ఆసియా దేశాలను గుర్తించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే భారతదేశ చరిత్ర, ఆర్థిక వ్యవస్థ, భౌగోళిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థ, భారత ఎన్నికల సంఘం, ఇతర దేశాలతో ఉన్న వాణిజ్య ఒప్పందాలపై అవగాహన పెంపొందించుకుంటే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ప్రణాళికతో చదివితే పదో తరగతిలో పై మెట్టు చేరుకోవచ్చని ఆయన సూచించారు.

# హైడ్రా పేదల జోలికి పోదని ప్రభుత్వ స్థలాలను కబ్జాల చేర నుండి కాపాడుతుంది... టి పి సి సి ఉపాధ్యక్షులు బండి రమేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
హైడ్రా పేదల జోలికి వెళ్లదని ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే వారి భరతం పడుతుందని టి పి సి సి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కేపిహెచ్బి వసంత నగర్ డివిజన్ లోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్సింగ్ నగర్, కాలనీలలో శనివారం కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాలనీవాసులు కాలనీ అసోసియేషన్స్ సభ్యుల తో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం సర్దార్ పటేల్ నగర్ కాలనీలో వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు. హైడ్రా



పేదలను నడ్డి విరిచేది కాదని ప్రభుత్వ స్థలాలను చెరువులను, నాలాలను, కబ్జా చేసే కబ్జా రాళ్లపై కొరడా నిలిపిస్తుందని కొని ఆడారు. పాదయాత్రను ఏర్పాటు చేసి సర్దార్ పటేల్ నగర్ లో వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసిన మందలపు సాయిబాబు చౌదరిని కొనియాడారు. సాయిబాబు చౌదరి అనునిత్యం ప్రజలలో ఉండే మనిషని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎలక్షన్లలో



విజయ దుందవి మోవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యం శ్రీరంగం, షేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ,కొప్పిశెట్టి దినేష్ కుమార్, దేశాల్, గంధం రాజు, గాదే శివ చౌదరి ,మైఖేల్, పొడుగు అప్పారావు, చావా శ్రీనివాసరావు, సిరిపురం మధు, కిలారి బాబు, రామకృష్ణ గారు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రణించాలి... పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
విద్యార్థులు చిన్నతనం నుంచి అన్ని రంగాల్లో రాణించాలని కూకట్ పల్లి జోన్ వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ లోని రెయిన్బో హై స్కూల్లో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రీ-ప్రైమరీ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు



చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల కర్సస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి.ధర్మారావు , రెయిన్బో హై స్కూల్ ప్రిన్సిపల్ సునీత, షాపూర్ బ్రాంచ్ ప్రతినిధి హరీష్, లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి తో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# గ్రామ దేవతలు రక్షక శక్తులు: మాజీ ఎమ్మెల్యే"సత్తి"

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/కొప్పవరం):**
గ్రామ దేవతలు గ్రామాల్లో కరువు,వ్యాధులు, ప్రకృతి విపత్తుల నుండి రక్షించే గ్రామ రక్షక శక్తులని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.శనివారం అనపర్తి మండలం కొప్పవరం లో సత్తెమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాడి వెంకట రామకృష్ణారెడ్డి, తాడి సూరారెడ్డి,ఉప సర్పంచ్ మల్లిడి వీర్రాఘవ రెడ్డి, కర్రి విజయ భాస్కర్ రెడ్డి,మండల వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ గొలుగూరి దుర్గారెడ్డి,మల్లిడి ఆదిరెడ్డి,ఫోతంశెట్టి ఆదిరెడ్డి,కొవ్వూరి దుర్గా రెడ్డి, కెవి, కర్రి సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.



# శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయ కరపత్రా లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణారావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు చేతులమీదుగా కెపిహెచ్బి కాలనీలోని ఏడవ ఫేసులో ఈనెల 25వ తేదీన ప్రతిష్టాపన జరగనున్న “శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయ కరపత్రా లను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నేత, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, కూకట్పల్లి బ్రాహ్మణ సంఘాల సమాఖ్య నేతలు సుబ్బారావు, పంచగం కేశవర, కమలాకర శర్మ ఎన్ మూర్తి గరికపాటి శర్మ సిఎన్ కుమార్ సుబ్బారావు గోపాలరత్నం తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 08, 2026

## హెచ్ పి వి వ్యాక్సిన్ పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యేలు, అధికారులు



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 7**
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారించేందుకు 14 సంవత్సరముల బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పకుండా ఇప్పించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు. జు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన దిశా సమావేశంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కు సంబంధించిన అవగాహన పోస్టర్లను నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ ఎన్ .రవి, డి ఆర్ డి ఓ శ్రీ మేన శీను డిఎంహెచ్వో డాక్టర్ ఏ.అప్పయ్య జిల్లా పరిషత్ సీఈవో తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కే ఆర్ దిలీప్ రాజ్ -సౌమ్య



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 7**
45 వ డివిజన్ కీ చెందిన కీ శే నార్లగిరి కరుణాకర్ కుమార్తె వివాహానికి హాజరైనా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్ -సౌమ్య హాజరై నూతన వధూవరులను ప్రవళిక -శ్రవణ్ కుమార్ నీ ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, ఆటో యూనియన్ పెద్దలు మధు అన్న, మాజి సర్పంచ్ నల్లమ్మారి రమేష్,తదితరులు పాల్గున్నారు.

## ఈద్గా వద్ద రంజాన్ ఏర్పాట్ల పై విష్ణువర్ధన్ రెడ్డికి వినతి పత్రం



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 7**
రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద నమాజ్‌కు వచ్చే ముస్లిం సోదరులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అల్లుడు, రాష్ట్ర యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డికి నాయకులతో కలిసి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి వినతి పత్రం అందజేశారు. శనివారం హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాజీపేట లో రంజాన్ పవిత్ర మాసం నడుస్తున్న సందర్భంగా రంజాన్ పండుగ రోజు దాదాపు 30 గ్రామాల ప్రజలు కాజీపేట ఈద్గా విచ్చేసి నమాజ్ చదువుతారు కావున వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి కాజీపేట ఈద్గా వద్ద రంజాన్ పండుగ నాడు టెంట్లు పాండాలు ఏసీ కూలర్లు మైక్ సెట్ మంచినీటి సౌకర్యం శానిటరీ సిబ్బంది ద్వారా ముస్తాబ్ చేయాలని ఒక వినతి పత్రాన్ని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అల్లుడు రాష్ట్ర యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ రజాలితో పాటు సయ్యద్ ఆసిఫ్ 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నీల అస్మ టైసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో చదివితే పదిలో మంచి ఫలితాలు

- పటాలపై పట్టు అవసరం: పాండు నాయక్

**భారతీయ వెలుగు /హైదరాబాద్ మార్చి 7**
పదో తరగతి పరీక్షల్లో సామాజిక శాస్త్రంలో మంచి ఫలితాలు సాధించాలంటే పటాలపై అవగాహన పెంపొందించుకోవాలని గురుకుల పాఠశాల సీనియర్ సామాజిక శాస్త్ర అధ్యాపకులు కె. పాండు నాయక్ తెలిపారు. సామాజిక శాస్త్ర పటాలలో ప్రదేశాలను గుర్తించడం పై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక జిల్లాలు, దేశ పటంలో నదులు, సముద్రాలు, పీఠభూములను గుర్తించే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు.చరిత్ర, ఆర్థిక వ్యవస్థపై అవగాహన అవసరం



ప్రపంచ పటంలో అమెరికా, ఇరాన్, పశ్చిమ ఆసియా దేశాలను గుర్తించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే భారతదేశ చరిత్ర, ఆర్థిక వ్యవస్థ, భౌగోళిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థ, భారత ఎన్నికల సంఘం, ఇతర దేశాలతో ఉన్న వాణిజ్య ఒప్పందాలపై అవగాహన పెంపొందించుకుంటే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ప్రణాళికతో చదివితే పదో తరగతిలో పై మెట్టు చేరుకోవచ్చని ఆయన సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలోని అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలి

- ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం
- హన్మకొండ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు గా తీసుకోవాలి
- మహిళలకు, బాలికలకు హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి
- సాగు నీరు అందక ఒక్క ఎకరం కూడా ఎండిపోవడానికి వీలులేదు
- పంట పొలాలకు సాగు నీరు ఈ నెల రోజులు అత్యంత కీలకం

**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 7**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన ఏర్పాటు దిశా కమిటీ సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, ఎమ్మెల్యేలు కేఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పై పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం పాఠశాలలో ఎన్రోల్మెంట్ మొక్కుబడిగా చేస్తున్నారని, ఈ సంవత్సరం అయినా సీరియస్ గా ఎన్రోల్మెంట్ చేయాలని సూచించారు. ప్రజా



పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, పాఠశాలలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు సోలార్ విద్యుత్ అందించాలని తెలిపారు. అందుకు సంబందించి హన్మకొండ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని పాఠశాలలకు త్రాగు నీరు అందించాలని అన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దిశా కమిటీ సమావేశానికి కొన్ని శాఖల నుండి జిల్లా స్థాయి అధికారులు హాజరుకాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 99రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. అలాగే ఈ 99రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా భాగస్వాములను చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మరియు అన్ని ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి హెల్త్ కార్డులు అందించేందుకు మొదటి ప్రాధాన్యత గా తీసుకోవాలని సూచించారు. ఎంజీఎన్ఆర్ఈజిఎస్ పథకం వచ్చిన మార్పులను అధికారులు పరిశీలించాలని అన్నారు. గతంలో కేంద్రం వాట 90శాతం రాష్ట్రం వాట 10శాతంగా ఉండేదని, కాని




ఇప్పుడు కేంద్రం వాట 60శాతంగా రాష్ట్రం వాట 40శాతంగా మారిందని అన్నారు. ఈ పథకంలో వచ్చిన మార్పులతో పాటు ఏ విధమైన పనులు చేపట్టవచ్చో వివరాలు తెలిపాలని చెప్పారు. దేవాదుల కింద దాదాపు 3లక్షల ఎకరాలలో పంట సాగు అవుతుందని ఒక్క ఎకరం కూడా నీరు అందక ఎండిపోవడానికి వీలు లేదని స్పష్టం చేశారు. రిజర్వాయర్లలో నీటి నిలువలను పర్యవేక్షస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రానున్న ఈ నెల రోజులు అత్యంత కీలకమైన సమయం అని తెలిపారు. కావున ఈ నెల పంపింగ్ లో డిస్ట్రిబ్యూషన్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, దిశా కమిటీ సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి-మహిళా సాధికారత తోనే సాధ్యం

**భారతీయ వెలుగు / హైదరాబాద్, మార్చి 7**
మహిళా సాధికారత సాధించకుండా దేశ ప్రగతిని ఊహించలేమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. మహిళలను గౌరవించని సమాజం పురోగతి సాధించలేదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు డాక్టర్ దుండ్ర కుమారస్వామి అన్నారు. శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైటెక్ సిటీ సైబర్ గేట్‌వే లో బ్లిస్ వర్క్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు పురస్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
కార్యక్రమంలో డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథిగా, కార్యక్రమం ప్రధాన నిర్వహకుడిగా దుండ్ర కుమారస్వామి విశిష్ట అతిథిగా, ఆర్పి పట్నాయక్, వివిధ రంగాల చెందిన ప్రముఖులు , డాక్టర్ వినయ్ పాండురంగ తదితరులు డాక్టర్ హరికుమార్ అతిథులుగా పాల్గొన్నారు.
కార్యాలయంలో ఘనంగా ఉత్సవం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో వివిధ రంగాలలో



విశిష్ట సేవలు అందిస్తున్న 25 మంది మహిళా మూర్తులకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ, సనాతనంగా మహిళలను గౌరవించడం కొనసాగుతున్నప్పటికీ ఆధునిక వ్యవస్థలో క్రైమ్ రేటు పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్త్రీల పట్ల ఆందోళన కలిగించే సంఘటనలు పెరిగాయని ఎన్సీఆర్బీ నివేదికలో పేర్కొనబడడం విచారకరమని అన్నారు. ఈ పరిణామాలు సమాజానికి మంచిది కాదని ఆయన అన్నారు.
జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి జరిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, దేశం కూడా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.
ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్. పి. పట్నాయక్ ప్రసంగిస్తూ, స్త్రీ తల్లిగా, అమ్మమ్మగా వివిధ రూపాలలో మన జీవితాల్లో ఉండే అనుభూతి ఎంతో మాధుర్యమైనదని అన్నారు. స్త్రీని గౌరవించడంలో తల్లిని చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధావాణి, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భాటియా, విద్యాసంస్థల అధినేత మేఘన, ప్రముఖ సినీనటి కైరా అద్వానీ, సింగర్ మమత, డాక్టర్ రమాదేవి, ప్రొఫెసర్ రేఖా దయాల్, శశిబాల రామ్మోహన్ రావు, ప్రముఖ రచయిత్రి పవిత్ర సింధూరన్, ప్రముఖ తమిళ నటి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డా. కడియం కావ్య అధ్యక్షతన దిశా సమావేశం

**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 7**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన శనివారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం (ఐడిఓసి) లో కొనసాగుతున్న హన్మకొండ జిల్లా 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ) సమావేశంలో పాల్గొన్న శాసన మండలి డెప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్






చాహత్ బాజ్ పాయ్,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదనవు కలెక్టర్ రవి , డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సమాన అవకాశాలు అవసరం

- శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత

**భారతీయ వెలుగు / హైదరాబాద్, మార్చి 7**
జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్నింటిలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణగూడ లోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లంకా భవానీ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పమ్మి సునీత ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళల్లో ప్రతిభావంతులైన వారు చాలా ఉన్నారని, వారికి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలిసన అవసరం




ఉందన్నారు. మహిళా సాధికారతతోనే వారి సమస్యలు పరిష్కారం కాగలవని, స్త్రీలు శక్తివంతులైనప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. మహిళలు అబలలు కాదని వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను నేటి విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే




కుటుంబంతో పాటు రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక జీవన విధానంలో మహిళలకు బాధ్యతలు పెరుగుతున్నాయని, మహిళలను అర్థం చేసుకుని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. గీతా ప్రకాష్ నాయుడు, పి.శిరీష, మట్టే వినోద, భారతి కల్యాణ్ దుర్గ, గీత, జి. వేంకటేశ్వర్లు, కేశిరాజు కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో రంజాన్ రేషన్ కిట్‌ల పంపిణీ

- మదర్సా నుస్రతుల్ ఇస్లాం రంజాన్ పవిత్ర మాసంలో పేద కుటుంబాలకు సహాయం అందిస్తుంది

**భారతీయ వెలుగు వరంగల్ మార్చ్ 7**
వరంగల్: బైత్-ఉల్-మల్ జమాత్ అహ్లే హదీత్ జన్ పాక్




షహీద్ ఆదర్శ్ నగర్ వరంగల్ ఆధ్వర్యంలోని మదర్సా నుస్రతుల్ ఇస్లాం పవిత్ర రంజాన్ మాసం ఫలాలను పొందేందుకు పేద, అర్హులైన కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించింది. ముహమ్మద్ అబ్దుల్ అలీ జుబైర్ (ఇనామ్),గులాం సర్వర్ మునాభాయ్ (ఎం యు డి ఎం) ముహమ్మద్ పర్వేజ్ జాయింట్ సెక్రటరీ జమాత్ అహ్లే హదీత్ వరంగల్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అదనంగా, బైత్-ఉల్-మల్ జమాత్ అహ్లే హదీత్ అధ్యక్షుడు ముహమ్మద్ మజీద్ ఫరీద్, కార్యదర్శి అబ్దుల్ ఖహార్, ఇతర సభ్యులు ముహమ్మద్ జహీర్ అహ్మద్, ఫజ్లూర్ రెహ్మాన్,అబ్దుల్ రహీమ్, సబీర్,అక్బర్,ఇస్మాయిల్, కలీం,అబ్దుల్ హఫీజ్ మాలిక్ ముతాసిమ్, ముహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా, అర్హులైన వారికి 100 రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ అతిథులు మదర్సా నుస్రతుల్ ఇస్లాం యొక్క పనిని ప్రశంసించారు, రంజాన్ మాసంలో పేదలకు సేవ చేయడం వల్ల గొప్ప బహుమతులు లభిస్తాయని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్‌ను సులభతరం చేయడానికి అర్హులైన పేద కుటుంబాలకు ఈ కిట్‌లను అందించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 08, 2026

# రైతుల గోసపట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్ రైతు భరోసాఏమాయ...???

- ఎన్నికల ముందు ఇచ్చినహామీలు తుంగలో తొక్కేవిధంగానే పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ...!!!
- కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెందుతున్నతెలంగాణ రాష్ట్ర రైతన్నలు...!!?
- రైతన్నలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని పలువురు రైతులు మండిపాటు...!!!
- రైతు భరోసా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చర్మ గీతం పాడితే రైతులను ఊరుకునే ప్రసక్తే లేదని ఆరోపణలు చేస్తున్న తెలంగాణ రైతాంగం....!!!



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 7**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే ముఖ్యంగా ఎన్నో ఉన్నత చదువులు చదివిన నిరుపేద నిరుద్యోగులకు ఉద్యోగులు వస్తాయాని ఎన్నో కలలు కన్న నిరుద్యోగుల ఆశలనునిరాశలు చేసినగత బీఆర్ఎస్ ప్రభుత్వ మెనాని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోబి ఆర్ ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పిన తెలంగాణ రాష్ట్ర ఓటర్లు తెలంగాణ రాష్ట్రంలో గత ఉమ్మడిగా పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనే ఆశతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకున్న తెలంగాణ ప్రజానీకానికి ప్రస్తుత పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్క విధంగానే పరిపాలన సాగుతుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ముచ్చటగా మూడవ సంవత్సరం గడుపుతున్న కూడా రైతులకు సరిఅయినా సమయంలో రైతు భరోసా పథకం ద్వారా రైతులు పండించుకున్నటువంటి పంటకు పెట్టుబడికి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తానన్న రైతు భరోసా రూపాయలను ఇప్పటివరకు వేయకపోవడంతో రైతులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు కాంగ్రెస్ అంటేనే కష్టకాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునే పార్టీ అని గతంలో ఉండేదని ప్రస్తుతం పరిపాలన పరిపాలకుల సంపాదనలు సంపాదించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిపాలికులు పాలన సాగిస్తున్నారని రైతులు అప్పులు చేసి పంట సాగు చేసి కూడా రెండు నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు రైతు భరోసా రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో వేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు విరక్తి చెంచునారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనను మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతే రాజు అనేవిధంగానే తన పరిపాలన సాగించారనిరైతులు పండించుకున్న పంటకు పెట్టబడిగా వారికి సరి అయిన సమయాలలో వారి బ్యాంకు ఖాతాలో రైతుబంధు పథకాన్ని రైతుల ఖాతాలో జమ చేశారని పలువురు రైతులు తెలియజేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో కూడా రెండవసారి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడమే జరిగిందని ఇప్పటివరకు రైతుల కోసం రైతు భరోసా ద్వారా పంట పెట్టుబడి సాగు కోసం రైతుల ఖాతాలో జమ చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం అని పలువురు రైతులు ఆరోపణలు చేస్తున్నారు ఇకనైనా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఆవేదనలు అర్థం చేసుకొని మీరు ఎన్నికలలో గెలిచినటువంటి సందర్భంలో రైతు భరోసా పథకం పై రైతులకు పంట సాగు కోసం పెట్టుబడిగా రైతుల బ్యాంకు ఖాతాలో వేస్తానన్న రూపాయలను త్వరలోనే వేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిలకడగా పరిపాలన సాగుతుందని లేనిపక్షంలో రైతులం ఏకమై ధర్నాలు రాస్తారోకాలు నిర్వహించడం జరుగుతుందని పత్రిక ముఖంగా హెచ్చరిస్తున్నామని మీరు చేస్తున్న పరిపాలన ఎలాంటిది అనేది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థం అవుతుంది ఇకనైనా గత పరిపాలన విధంగా కాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ పరిపాలన ఎలా ఉంది అనేది తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్క గ్రామానికి మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలును పంపించి తెలంగాణ రాష్ట్ర రైతులు ఎలా ఉన్నారు అనేది తెలుసుకొని మీ కాంగ్రెస్ పరిపాలనను సాగించాలని తెలంగాణ రాష్ట్రంలోని పలు గ్రామాల రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర రైతుల కు ఇచ్చినటువంటి రైతు భరోసా హామీని నిలబెట్టకుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని తెలంగాణ రాష్ట్ర రైతాంగ రైతులు తెలియజేస్తున్నారు

# రూ.81.60 కోట్లతో సిరిసిల్లలో నూతన కోర్టు భవనం

## – వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి





**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సుమారు 5 ఎకరాల్లో రూ. 81.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవనానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్ తదితరులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, పి. నీరజ, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీ వీల్‌చైర్లు పంపిణీ చేశారు అనంతరం హైకోర్టు న్యాయమూర్తులను, జిల్లా జడ్జీలు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, × వ అదనపు జిల్లా జడ్జి బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి,వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు కావేటి సృజన, గడ్డం మేఘన, సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, గవర్నమెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం -- పౌష్టికాహారం, దుస్తుల పంపిణీ





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 7**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంటలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 14వ వార్డు కౌన్సిలర్ మైస. శిరీష రవి హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేసి ఆశీర్వదించారు. అలాగే పిల్లలకు గుడ్లు, పౌష్టికాహార పదార్థాలు మరియు చిన్నారుల దుస్తులను పంపిణీ చేశారు.
కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని మౌలిక సదుపాయాలను కౌన్సిలర్ మైస. శిరీష రవి పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడీ టీచర్‌కు సూచనలు చేశారు. చిన్న పిల్లల ఎదుగుదలలో పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి రోజు పిల్లలకు సమయానికి పోషకాహారం అందించేలా చూడాలని అన్నారు.
అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో కీలకమని ఆమె తెలిపారు. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, పోషణ విషయంలో అంగన్వాడీ సిబ్బంది తీసుకుంటున్న సేవలను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు మొదటి ఆహారాన్ని అందించారు. అనంతరం చిన్నారులకు గుడ్లు, పౌష్టికాహార పదార్థాలు, దుస్తులు పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. పిల్లల ఆరోగ్యం బాగుంటేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం. కవిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, విద్యా కార్యకలాపాలు అందిస్తున్నామని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల టీచర్ కోమలత, ఆశా వర్కర్ పద్మ, శంకరమ్మ, గ్రామ మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి చిన్నారుల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పిస్తూ విజయవంతంగా ముగిసింది.

# రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని గుడి చెరువు తూము నుండి పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతుల పంట పొలాలకు శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నీటిని విడుదల చేశారు. నీటి విడుదలతో రైతులకు సాగునీటి సమస్యలు కొంతవరకు తీరనున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిడ్ మానేరు జలాశయం నుండి గుడి చెరువులోకి నీటిని లిఫ్ట్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గుడి చెరువు నుండి లక్ష్మీపూర్ ప్రాంతంలోని పంట పొలాలకు నీటిని సమర్థవంతంగా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు కొండా శేఖర్, రామతీర్థపు కృష్ణవేణి హరీష్ సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం మానేసి కాంగ్రెస్ పార్టీలో చేరండి -- డిప్యూటీ కమిషనర్ సరస్వతికి విజ్ఞప్తి



**మహేశ్వరం: బడంగ్పేట్, మార్చి 7 /భారతీయ వెలుగు ప్రతినిధి.**
శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటూ పార్టీ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తున్నట్లు ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న వ్యక్తి రాజకీయ పక్షపాతం ప్రదర్శించడం, ఒకే రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం తగిన విధానం కాదు. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారిగా తటస్థంగా వ్యవహరించడం ప్రతి ప్రభుత్వ అధికారికి ఉన్న ప్రధాన బాధ్యత.అందువల్ల గౌరవ డిప్యూటీ కమిషనర్ సరస్వతికి మా వినమ్ర విజ్ఞప్తి ఏమనగా మీకు కాంగ్రెస్ పార్టీపై అంతగా అభిమానం ఉంటే ముందుగా ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, అధికారికంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని రాజకీయాల్లోకి రావాలి. కానీ ప్రభుత్వ పదవిలో కొనసాగుతూ ఒకే రాజకీయ పార్టీకి మద్దతుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వ యంత్రాంగానికి మంచిది కాదని మా అభిప్రాయం.
ప్రజాస్వామ్య విలువలను గౌరవించే ప్రజల తరఫున ఈ విజ్ఞప్తిని తెలియజేస్తున్నాము.

# కే.ఎల్.ఆర్.ను కలిసిన శ్రీనగర్ రెవెన్యూ రైతులు భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామన్న కిచ్చెన్న

**మహేశ్వరం: మార్చి 7/ భారతీయ వెలుగు ప్రతినిధి.**





పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతులను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి తెలిపారు.
మంకాల్ డివిజన్ పరిధిలోని 192 సర్వే నంబర్, శ్రీనగర్ రెవెన్యూ పరిధిలో భూములు కోల్పోయిన దళితులు, రైతులు కిచ్చెన్న లక్ష్మారెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు.
2005లో లావణ్య పట్టా భూములకు చెందిన సుమారు 184 ఎకరాలను పరిశ్రమల కోసం ప్రభుత్వం సేకరించిందని, అప్పట్లో ఒక్కో కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం ఇచ్చినప్పటికీ, హామీ ఇచ్చిన 300 గజాల నివాస ప్లాట్లు ఇప్పటికీ అందలేదని రైతులు తెలిపారు.రైతుల సమస్యలను విన్న కె.ఎల్.ఆర్.వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి, భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వీలైనంత త్వరగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంకాల్, తుక్కుగూడ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ సి సి, ఆర్ డి సి కేడిట్ అభిరామ్ ను సన్మానించిన సిపి గౌస్ అలాం.



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 7**
కరీంనగర్ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎన్ సి సి (ఆర్ డి సి) కేడిట్ అక్కినపల్లి అభిరామ్ ను శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆయన క్యాంప్ ఆఫీస్ లో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిరామ్ దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమకు నిదర్శనమని చిన్నతనంలోనే రాష్ట్రపతి ప్రధానమంత్రి సమక్షంలో రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొనడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాక్యత మాడిశెట్టి గోపాల్ ,భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధ ప్రతియోగిత ,వ్యాసరచన పోటీ లో శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 7**







విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ – న్యూ ఢిల్లీ ద్వారా దేశ వ్యాప్తంగా నిర్వహింపబడుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు నిబంధ ప్రతియోగిత ( వ్యాస రచన ) పోటీ ప్రతి సంవత్సరమశీ శ్రీ సరస్వతీ శిశు మందిర్ కరినగర్ పాఠశాలకు శిశు వర్గలో మల్లగల్ల సాన్విక 5 వ, బాల వర్గలో – బొల్లి ఆదిత్య 7 వ, ప్రథమ స్థానం సాధించడం జరిగినది.దేశ వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలో కరినగర్ శిశు మందిర్ విద్యార్థులు రెండు శ్రేణుల్లో ప్రథమ స్థానం పొందడం మన పాఠశాలకు ఎంతో గర్వకారణం.
విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోలా అన్నా రెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణచందర్, గట్టు రాంప్రసాద్ తదితరులు అభినందనలు తెలియజేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

TGTEL/26/A0320

# ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల లో విజయవంతం గా ప్రజా పాలన



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 7**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు రెండవ రోజు ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాక్ , అకడమిక్ రికార్డు లను సీనియర్ అధ్యాపకుల పర్యవేక్షణలో పరిశీలించి, తగు సూచనలు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.
వార్షిక నివేదికలు, అకడమిక్ రికార్డులు, డిపార్ట్మెంట్ ప్రొఫైల్ లు శాఖల వారీగా అధ్యాపక బృందం పరిశీలించి, అవసరం అయిన చోట తగు చర్యలు తీసుకున్నారని, సెమిస్టర్ ఫలితాలు, ఇంటర్నల్ పరీక్షలు, మెంటార్ అధ్యాపకుల విద్యార్థుల రికార్డులు వైస్ ప్రిన్సిపల్ నితిన్, రాజయ్య లు, అకడమిక్ కో. ఆర్డినేటర్లు శంకరయ్య, కట్టా వేణు ల తో పాటు గా, ఐ క్యూ ఏ సి. కమిటీ అన్ని విభాగాలను సమన్వయ పరిచారని , ఈ కార్య క్రమాలలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రీసెర్చ్ కమిటీ కో. ఆర్డినేటర్ డా. ఎం. మల్లా రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్ జి. కృష్ణా రెడ్డి, కంప్యూటర్ విభాగం అధ్యక్షుడు ఆంజనేయులు, టి ఎస్ కే సి అధికారి డా సతీష్, కెరీర్ గైడెన్స్ సెల్ అధ్యక్షుడు సుధాకర్, వివిధ విభాగాల అధ్యక్షులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అకడమిక్ ప్లాన్, నాక్ గ్రేడ్ గుర్తింపు నకు సంబంధించిన వివిధ అంశాలపై అధ్యయనం చేసినట్లు అంతర్గత నైపుణ్య విభాగం తెలిపింది

# క్యాన్సర్‌తో యువతి మృతి..

### కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆర్థిక సాయం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని 20వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్మికుడు వినోద్ భార్య ఆకాంక్ష క్యాన్సర్‌తో శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలికి రెండు నెలల పసికందు ఉండటంతో కుటుంబంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# రాజన్న సన్నిధిలో శివకళ్యాణ మహోత్సవాలు

**– మూడో రోజు ప్రత్యేక పూజలు**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మండప ఆరాధన, ఆవాహిత హోమం, ఔపాసనం, బలిహరణం పూజలు నిర్వహించారు. రాత్రి సదస్యం, ఔపాసనం, బలిహరణం కార్యక్రమాలు జరిపారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో అర్చకులు ఏకాంతంగా పూజలు నిర్వహిస్తున్నారు.

# శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




**కరీంనగర్ మార్చి 7**
లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు మన భారతదేశంలోని మొదటి టీచర్, ఇంజనీర్, డాక్టర్, లాయర్, సంఘసంస్కర్త, ప్రజా నాయకులు, గాన కోకిలలు, నృత్య ప్రదర్శకులు, మొదటి ప్రధాని, రాష్ట్రపతి, తదితర రంగాల్లో విశేష కృషి చేసిన మహిళా మణులను గుర్తు చేసుకుంటూ నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఆకాశంలో సగ బాగమని, మహిళా మణులు లేనిదే మన జీవన మనుగడ సాగదని వంటింటి నుంచి అంతరిక్షం వరకు ప్రతి రంగంలో మహిళలు విశేష కృషి చేస్తున్నారని, శ్రీ వేదం పాఠశాలలో కూడా మహిళా అధ్యాపకులే ఎక్కువగా ఉన్నారని వాళ్ళని గౌరవించుకోవడం మన విద్యుత్ ధర్మమని ప్రతి మహిళా టీచరని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# స్పందన ఆశ్రమంలో అనాధ పిల్లలకి అల్పాహారం పంపిణీ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు...




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 7**
జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులైన గుడిమిల్ల బలరాం కొరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బలరాం – శోభ దంపతుల వివాహ హ వార్షికోత్సవం సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో గల స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లలకు సాయంత్రం అల్పాహారం ,స్వీట్స్ పంపిణి చేశారు. మానవసేవే మాధవ సేవగా భావించి తల్లిదండ్రులు లేకుండా అనాధ శరణాలయంలో నివసిస్తున్న పిల్లలకి అల్పాహారంను అందించినందుకు స్పందన అనాధ శరణాలయ నిర్వకులు, మరియు మిత్రులు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం,వారి శ్రీమతి శోభ, కూతురు భవ్యచరణి, అనాధ శరణాలయ నిర్వహకులు గోపురాజు వీరాస్వామి శోభ పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మాసాయిపేట ఎంపీడీవో విగ్నేశ్వర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రియాంక

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 7**
మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకార్యక్రమంలో పాల్గొన్న మాసాయిపేట ఎంపీడీవో విగ్నేశ్వర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రియాంక గ్రామపంచాయతీ సర్పంచ్ ఆంజనేయులు ఉపసర్పంచ్ సందీప్ వార్డు సభ్యులు చలవాది వెంకటేశ్వరరావు రుద్రారం బాలేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాసాయిపేట ఎంపీడీవో విగ్నేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తే అభివృద్ధి చెందని గ్రామాలు ఎంతోఅభివృద్ధి చెందుతాయని వారు తెలియజేశారు మార్చి 6 నుండి మొదలుపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా జరుపుతున్నామని వారు తెలియజేశారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రెండవ రోజు శనివారం నాడు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా



గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి భవనాలను శుభ్రం చేయడం జరిగిందని వారు తెలియజేశారు కూడా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రానున్న రోజుల్లో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే దిశగానే కృషి చేస్తామని అధికారులమె కాకుండా నాయకులు గ్రామ యువకులు యువత అందరూ ముందుకు వచ్చి మీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విధంగానే అందరం కృషి చేయాలని ఆయన తెలిపారు 99 రోజుల అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని మీ యొక్క గ్రామాన్ని ఎంతో సస్యశ్యామలంగా తీర్చిదిద్దుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని ఎటువంటి అధికార వివిధ పరిణామాలను పెట్టుకోకుండా మీ యొక్క గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకునే సదా అవకాశం ఇదేనని ఆయన తెలియజేశారు మీయొక్క గ్రామంలో రహదారులు కానీ మురికి కాలువలు ఎలాంటి సమస్యలు ఉన్న తమ వద్దకు తెలియజేస్తే తాము వెనువెంటనే స్పందించిపనులను చేయించే విధంగానే తాము ముందస్తులోని ఉంటామని వారు తెలియజేశారుమీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిక్కునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని వారు తెలియజేశారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని పాఠశాల ను తనిఖీలు చేయడం జరిగిందని వారు తెలియజేశారు

# ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 7**
ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారత ప్రాముఖ్యతను తెలియజేయడం , సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.
ఈ కార్యక్రమానికి రోజాస్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ స్థాపకురాలు , మేనేజింగ్ డైరెక్టర్ సాకా శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె తన ప్రసంగంలో తన వ్యాపార ప్రయాణాన్ని వివరించి, మహిళలు తమ లక్ష్యాల సాధనలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మన లక్ష్యాల వైపు నిజాయితీగా , కష్టపడి పనిచేస్తే సమాజం నుండి తప్పకుండా మద్దతు లభిస్తుంది. అయితే విజయానికి నిజాయితీ , నిబద్ధత ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు.
కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ



మాట్లాడుతూ ఒక మహిళను విద్యావంతురాలిని చేయడం అంటే ఒక దేశాన్ని విద్యావంతం చేయడమే అని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.
వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్ మాట్లాడుతూ మహిళలు విద్య, నైపుణ్యాలు , ఆత్మవిశ్వాసం ద్వారా తమను తాము సాధికారత చేసుకొని తమ లక్ష్యాలను సాధించాలన్న
వైస్ ప్రిన్సిపాల్ టి. రాజయ్యమాట్లాడుతూ నేటి కాలంలో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు.
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ అవగాహన, విద్య , ధైర్యంతో వాటిని అధిగమించవచ్చని తెలిపారు.
మహిళా సాధికారత సెల్ సమన్వయకర్త మాట్లాడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటంతో పాటు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని, అప్పుడు వారి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు , విద్యార్థులు మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శిరీష, నర్మద, రిపేకా, డా. చంద్రశేఖర్, తారా, శ్రీలత , అరుణ పాల్గొన్నారు. విద్యార్థులు , సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్తపల్లి లో శ్రీదేవి ఫార్మసీ మెడికల్ స్టోర్‌లో అగ్ని ప్రమాదం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 7**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న శ్రీదేవి ఫార్మసీ మెడికల్ స్టోర్‌లో శనివారం (మార్చి 07--2026) ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.
వివరాల్లోకి వెళ్తే... ఉదయం సుమారు 10 గంటల 30 నిమిషాల సమయంలో మెడికల్ షాప్‌లో ఉన్న రిఫ్రిజిరేటర్‌లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి షాపులోకి వేగంగా వ్యాపించాయి. షాప్‌లో నిల్వ ఉంచిన వివిధ రకాల మందులు, ఇంజెక్షన్లు, సిరప్స్, మెడికల్ సామగ్రి, ఫర్నిచర్, ర్యాకులు తదితర వస్తువులు మంటల్లో చిక్కుకొని దగ్ధమయ్యాయి.
మంటలు చెలరేగిన విషయం గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అప్రమత్తంగా వ్యవహరించారు. నీళ్లు, ఇసుక సహాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. స్థానికుల సకాలంలో స్పందనతో మంటలను కొంతసేపటికే






అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే షాపులో ఉన్న చాలా వస్తువులు కాలిపోవడంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది.
ఈ ఘటనలో సుమారు రూ. 1.50 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు మెడికల్



షాప్ యజమాని జడల పొండు తెలిపారు. మంటలు మరింత విస్తరించి పక్కనున్న దుకాణాలకు వ్యాపించే ప్రమాదం ఉన్నప్పటికీ స్థానికుల అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.
ఈ అగ్ని ప్రమాద ఘటనతో కొంతసేపు కొత్తపల్లి గ్రామంలో కలకలం రేగింది. షాప్ వద్దకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించాలని, షాపుల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని స్థానికులు సూచించారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట మర్చి 7**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో పనిచేయుచున్న మహిళ ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము ప్రపంచంలో మహిళల పాత్ర గణనీయమని సమాజంలో చదువుకున్నటువంటి మహిళలు ఉన్నట్లయితే ఆ ఇల్లు, ఆ గ్రామము, దేశము అభివృద్ధి చెందుతుందని,




చదువుకున్నటువంటి మహిళలు ఉన్నట్లయితే ప్రపంచమే ఒక ఆదర్శ ప్రాంతమవుతుందని, ప్రతి మహిళ చదువుకోవాలని, అన్ని విభాగాలలో రాణించాలని, మహిళ ఒక స్త్రీ శక్తిగా మారాలని అప్పుడే మన దేశం బాగుపడుతుందని తెలియజేశారు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, సృష్టిలో శ్రీ పాత్ర ప్రధానమైనదని గుర్తు చేశారు. మహిళలు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేమని మహిళ ఒక తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా ఉంటుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, కే. శంకర్, ఎం సమ్మిరెడ్డి, ఎం. ఐలయ్య, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, జి. అన్నపూర్ణ, డి. ఉమాదేవి, లావణ్య, వనిత, తిరుమల, స్రవంతి, పరమేశ్వర్, దేవేందర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.
19

# వ్యసన స్నేహితులను వదులుకుంటేనే యువతకు బంగారు భవిష్యత్తు


-- లేదంటే భవిష్యత్తు అంధకారమే.

-- వ్యసన స్నేహాలపై యువతకు అమూల్యమైన సందేశం.

యువత ఒక దేశ భవిష్యత్తుకు పునాది. వారి ఆలోచనలు, శక్తి, సృజనాత్మకత దేశ అభివృద్ధికి కీలకం. అయితే ఆధునిక సమాజంలో యువత అనేక రకాల వ్యసనాల ఉచ్చులో చిక్కుకునే ప్రమాదం పెరుగుతోంది. ముఖ్యంగా తప్పుడు స్నేహితుల ప్రభావం, ఆసక్తి, ఒత్తిడి, సోషల్ మీడియా ప్రభావం వంటి కారణాల వల్ల యువత ఆల్కహాల్, మత్తు పదార్థాలు, నార్కోటిక్స్, గంజాయి, పోర్నోగ్రఫీ, మొబైల్ ఫోన్ వ్యసనం, అలాగే అనవసర ప్రేమ సంబంధాల వంటి అలవాట్లలో చిక్కుకుంటున్నారు. మొదట ఇవి సరదాగా ప్రారంభమైనా, క్రమంగా అవి జీవితాన్ని నియంత్రించే స్థాయికి చేరుకుంటాయి.


శాస్త్రీయంగా పరిశీలిస్తే వ్యసనం అనేది కేవలం ఒక చెడు అలవాటు మాత్రమే కాదు; అది మెదడులో జరిగే జీవరసాయన మార్పుల ఫలితం. మన మెదడులో "డోపమైన్" అనే న్యూరోట్రాన్స్మిటర్ ఆనందం, ఉత్సాహం, ప్రేరణ వంటి భావాలను కలిగిస్తుంది. సాధారణంగా చదువు, క్రీడలు, విజయాలు వంటి సానుకూల కార్యకలాపాల వల్ల డోపమైన్ విడుదల అవుతుంది. కానీ ఆల్కహాల్, డ్రగ్స్, పోర్నోగ్రఫీ లేదా సోషల్ మీడియా వంటి వ్యసనాలు ఈ డోపమైన్‌ను అసహజంగా ఎక్కువగా విడుదల చేయిస్తాయి. దీని వల్ల తాత్కాలికంగా ఆనందం కలిగినా, క్రమంగా మెదడు సహజమైన ఆనందాన్ని అనుభవించలేని స్థితికి చేరుతుంది. ఇదే వ్యసనానికి ప్రధాన శాస్త్రీయ కారణం. యువతలో వ్యసనాలు ఎక్కువగా ప్రారంభమయ్యే కారణాల్లో ముఖ్యమైనది స్నేహితుల ప్రభావం. దీనిని




శాస్త్రీయంగా "పీర్ ప్రెషర్" అంటారు. ఒక వ్యక్తి తన చుట్టూ ఉన్న వ్యక్తుల ప్రవర్తనను అనుసరించడం మానవ సహజ స్వభావం. యువతలో ఇంకా నిర్ణయాలు తీసుకునే మెదడు భాగం పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వారు స్నేహితుల మాటలకు త్వరగా ప్రభావితమవుతారు. "ఒక్కసారి ట్రై చెయ్", "ఏమీ కాదు", "అందరూ చేస్తున్నారు" అనే మాటలతో ప్రారంభమైన అలవాటు క్రమంగా వ్యసనంగా మారుతుంది.

ఆల్కహాల్ మరియు మత్తు పదార్థాలు యువత ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. ఆల్కహాల్ అధికంగా వాడటం వల్ల కాలేయం (లివర్) దెబ్బతిని లివర్ సిరోసిస్ వంటి వ్యాధులు వస్తాయి. అలాగే మెదడు నాడీ వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నార్కోటిక్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలు మెదడులోని నాడీ కణాలను ప్రభావితం చేసి నిర్ణయ సామర్థ్యాన్ని బలహీనపరుస్తాయి. గంజాయిలో ఉండే టీ.హెచ్.సీ. (టెట్రాహైడ్రోకెన్నబినోల్) అనే రసాయనం మెదడు భావోద్వేగాలను నియంత్రించే భాగాలపై ప్రభావం చూపి ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలను పెంచుతుంది.



ఇంటర్నెట్ విస్తరణతో మరో పెద్ద సమస్యగా పోర్నోగ్రఫీ వ్యసనం ఎదిగింది. ఇది మెదడులో అధిక డోపమైన్ విడుదలకు కారణమవుతుంది. దీని వల్ల వాస్తవ జీవిత సంబంధాలపై తప్పు అభిప్రాయాలు ఏర్పడతాయి. యువతలో ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం, ఒంటరితనం పెరగడం, సంబంధాల్లో అసంతృప్తి పెరగడం వంటి సమస్యలు వస్తాయి. దీర్ఘకాలంలో ఇది మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది.

ఇదే విధంగా మొబైల్ ఫోన్ మరియు సోషల్ మీడియా వ్యసనం కూడా ఆధునిక కాలంలో పెద్ద సమస్యగా మారింది. నిరంతరం ఫోన్ ఉపయోగించడం వల్ల మెదడులో "ఇన్‌స్టంట్ రివార్డ్" వ్యవస్థ ఏర్పడుతుంది. ప్రతి నోటిఫికేషన్, లైక్ లేదా మెసేజ్ మెదడులో చిన్న డోపమైన్ విడుదలకు కారణమవుతుంది. దీని వల్ల యువత ఎక్కువ సమయం ఫోన్‌లో గడపడం ప్రారంభిస్తారు. ఫలితంగా ఏకాగ్రత తగ్గిపోవడం, చదువులో వెనుకబడటం, నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతాయి. యువ వయస్సులో భావోద్వేగాలు బలంగా ఉండటం వల్ల అనవసర ప్రేమ సంబంధాలు కూడా ఒక రకమైన భావోద్వేగ వ్యసనంగా మారవచ్చు. ఈ దశలో మెదడులో ఆక్సిటోసిన్ మరియు సెరటోనిన్ వంటి హార్మోన్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కొంతమంది యువత చదువు, కెరీర్ లక్ష్యాలను పక్కనబెట్టి భావోద్వేగ నిర్ణయాలు తీసుకుంటారు. సంబంధాలు విఫలమైతే డిప్రెషన్, ఆత్మవిశ్వాస లోపం వంటి సమస్యలు ఎదురవుతాయి.

ఈ వ్యసనాల ప్రభావం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాదు, కుటుంబం మరియు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఆరోగ్య సమస్యలు, చదువు మరియు ఉద్యోగ అవకాశాల నష్టం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ విభేదాలు, కొన్నిసార్లు నేరాలకు దారితీసే పరిస్థితులు కూడా ఏర్పడవచ్చు. అందువల్ల యువత ఈ సమస్యలను చిన్న విషయాలుగా తీసుకోకూడదు. వ్యసనాల నుండి బయటపడటానికి కొన్ని శాస్త్రీయ పరిష్కారాలు ఉన్నాయి.

మొదటగా తప్పుడు స్నేహితులను దూరంగా ఉంచడం అత్యంత ముఖ్యమైనది. మన అభివృద్ధిని కోరుకునే, మంచి మార్గంలో నడిపించే స్నేహితులను మాత్రమే ఎంచుకోవాలి. చెడు అలవాట్లకు ప్రేరేపించే వ్యక్తులతో సంబంధాలను తగ్గించడం వ్యసనాల నివారణలో మొదటి అడుగు.

రెండవది ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవడం. క్రీడలు, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి కార్యకలాపాలు మెదడులో సహజమైన ఆనంద హార్మోన్లను విడుదల చేస్తాయి. ఇవి ఒత్తిడిని తగ్గించి వ్యసనాల నుంచి దూరంగా ఉండటానికి సహాయపడతాయి. అలాగే పుస్తక పఠనం, సంగీతం, కళలు వంటి హాబీలు యువతలో సృజనాత్మకతను పెంచుతాయి.

మూడవది మైండ్‌ఫుల్‌నెస్ మరియు ధ్యానం. ధ్యానం మన ఆలోచనలను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇది మెదడులో నిర్ణయాత్మక శక్తిని పెంచి ఆకర్షణలకు లోనుకాకుండా ఉండటానికి సహాయపడుతుంది. పరిశోధనలు రోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేసే వ్యక్తుల్లో ఒత్తిడి మరియు వ్యసనాల ప్రవణత తగ్గుతుందని సూచిస్తున్నాయి.

నాలుగవది కౌన్సెలింగ్ మరియు వైద్య సహాయం. వ్యసనం తీవ్రమైన స్థాయికి చేరితే నిపుణుల సహాయం తీసుకోవడం అవసరం. కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (సి.బి.టీ.) వంటి చికిత్సా విధానాలు వ్యసనాల కారణాలను గుర్తించి వాటిని అధిగమించడానికి సహాయపడతాయి. కుటుంబ సభ్యులు మరియు గురువుల మద్దతు కూడా చాలా కీలకం.

చివరగా యువత గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే... జీవితం అమూల్యమైనది. తాత్కాలిక ఆనందాల కోసం దీర్ఘకాల భవిష్యత్తును పణంగా పెట్టకూడదు. మన లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటి కోసం కృషి చేస్తే వ్యసనాలు స్వయంగా దూరమవుతాయి. మంచి స్నేహాలు, మంచి అలవాట్లు, మంచి ఆలోచనలు ఉన్నప్పుడు జీవితం విజయవంతమైన మార్గంలో ముందుకు సాగుతుంది. యువత ముఖ్యంగాగుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే మనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లితండ్రులు, భార్యపిల్లలు, స్నేహితులు ఉన్నారన్నది మరువకుండా గుర్తుంచుకోవాలి. వ్యసనాలను ప్రేరేపించే స్నేహం విషంతో సమానం, మిమ్మల్ని (మనల్ని) ఎదగనిచ్చే స్నేహమే నిజమైన స్నేహం. వ్యసనపరులకు, వ్యసనాలకు దూరంగా ఉండాలి -- బంగారు భవిష్యత్తును యువతే నిర్మించుకోవాలి.

**-- రవిబాబు పిట్టల, ఎం.ఎస్సీ., ఎం.టెక్., (పిహెచ్.డి), పర్యావరణవేత్త, మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, జే.యన్.టీ.యు.హెచ్, హైదరాబాద్ మరియు జాయింట్ సెక్రటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ NGO, తెలంగాణ స్టేట్, ఇండియా.**

## మోత్కులగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 7**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట ఎఫ్‌పీవో (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) చైర్మన్ సంద మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకలను విజయవంతం చేశారు. మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్ర, అభివృద్ధి దిశగా మహిళలు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో విస్తృతంగా చర్చ జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రశాంతి హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల మహిళలు యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో తమ






ప్రతిభను చాటుకుంటూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, సాంకేతిక రంగం, పరిపాలన, వ్యాపారం వంటి అనేక రంగాల్లో మహిళలు విజయవంతంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, గ్రామం, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రశాంతి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని చెప్పారు. చిన్నచిన్న ఆదాయ వనరులను ఏర్పరచుకొని కుటుంబాలను ఆదుకుంటున్న మహిళల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలకు వ్యవసాయ సంబంధిత నూతన సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణ, పశుపోషణ, ఆహార పదార్థాల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటి అంశాల్లో శిక్షణలు అందించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఎప్పటికప్పుడు ముందుంటుందని తెలిపారు.

రాబోయే రోజుల్లో మహిళలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కేవీకే పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ఆమె తెలిపారు. మహిళలు వ్యవసాయంతో పాటు పశుపోషణ, తోటల పెంపకం, గృహ ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము మాట్లాడుతూ మహిళలు సమాజానికి మూలస్తంభమని అన్నారు. కుటుంబ వ్యవస్థను ముందుకు నడిపించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణు మాట్లాడుతూ మహిళల సాధికారతే నిజమైన అభివృద్ధికి సూచిక అని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ సమాజంలో తమకున్న స్థానం మరింత బలపరచుకోవాలని సూచించారు. గ్రామీణ మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని కోరారు.

జమ్మికుంట ఎఫ్‌పీవో చైర్మన్ సంద మహేందర్ మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతు కుటుంబాలలో మహిళల కష్టం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. మహిళలు వ్యవసాయానికి అనుబంధంగా ఉండే చిన్న పరిశ్రమలు, పశుపోషణ, ఆహార ఉత్పత్తుల తయారీ వంటి రంగాల్లో ముందుకు వస్తే కుటుంబాల ఆదాయం పెరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళల హక్కులు, ఆరోగ్యం, విద్య, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమం చివరలో గ్రామ మహిళలను సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. మహిళల ఐక్యత, సాధికారత, అభివృద్ధి లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ మహిళల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని వారు సంకల్పించారు.

## చెత్తను ఆరుబయట వేయకండి.. చెత్తపై విద్యార్థులకు అవగాహన...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 7**

జమ్మికుంట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15, 25 ॥ 26 వార్డులలో పారిశుధ్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శానిటేషన్, డ్రైనేజ్ పనులు నిర్వహించారు. అనంతరం పలు వార్డులలోని





పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను కమిషనర్ అయాజ్, విద్యార్థులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వాడే పేపర్ కానీ, తినే ఆహార పదార్థాలు కానీ ఆరుబయట వేయరాదని, చెత్తను ఇష్టానుసారంగా ఆరుబయట వేయడం వల్ల దోమలు, ఈగలు వంటి వాలి అనారోగ్య భారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా నిల్వ చేసి వాహనానికి అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్ మాచర్ల రాజు, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు అధికారులు, సిబ్బంది, మెప్మా అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ సొంత ఖర్చుతో కరెంట్ బిల్లు చెల్లింపు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో గత రెండు మూడు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌కు సంబంధించిన కరెంట్ బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి, ప్లాంట్ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ దూర ప్రాంతాల నుండి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ప్రతిరోజూ తాగునీటి కోసం కష్టాలు పడుతున్నారు.

ఈ సమస్యను గమనించిన మల్లన్నపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ వెంటనే స్పందించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశంతో తన సొంత డబ్బులతో రూ.40,880 (నలభై వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు) కరెంట్ బిల్లును చెల్లించారు. దీంతో వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడడంతో వాటర్ ప్లాంట్





మళ్లీ పనిచేయడం ప్రారంభమైంది. ఈ చర్యతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు ఉపశమనం లభించింది.

గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని తక్షణమే స్పందించి తన సొంత డబ్బులతో బిల్లు చెల్లించి వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించడం సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా ఆయన వ్యవహరించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తాగునీటి కోసం ప్రతిరోజూ బోర్లు, ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అలాంటి సమయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడం చాలా మంచి విషయం అని అన్నారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి చర్యలు తీసుకోవడం నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా మల్లన్నపల్లి గ్రామంలో ఇంకా పలు మౌలిక సదుపాయాల సమస్యలు ఉన్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని కొన్ని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, వర్షాలు పడినప్పుడు ప్రయాణం చేయడం చాలా కష్టంగా మారుతుందని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో పలు చోట్ల డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి వచ్చి నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల దుర్వాసనలు వస్తున్నాయని, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు.

గ్రామ అభివృద్ధి కోసం రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ఈ సమస్యలను దశలవారీగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

ఇప్పటికైనా గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ పసునూటి శ్రీనివాస్‌ను కోరుతున్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగితే మల్లన్నపల్లి గ్రామం ఒక ఆదర్శ గ్రామంగా మారుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకత్వం గ్రామ అభివృద్ధికి ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

## నూతన కలెక్టర్ ప్రతిమ సింగ్ ను కలిసిన గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహ యాదవ్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 7**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలం గుండ్ల పల్లి గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు గ్రామంలో ఐఓల్టేజి లైన్ షిఫ్ట్ గురించి పబ్బన్న కుంట కట్టు కాల్వ పనులు కూడా సీసి రోడ్లు భవనాలు మంజూరు చేయాలని కోరారు తమ సహకారంతో గ్రామంలోని ఎటువంటి సమస్యలు ఉన్న తీర్చడానికి తాను గ్రామ పరిపాలన కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని కొనియాడారు అధికారం ఉండగానే కాదు అధికారులతో గ్రామ అభివృద్ధి కోసమే తాను పాటు పడతానని తెలియజేశారు తమపై నమ్మకంతో తమ గ్రామ ఓటర్లు తనకు ఓటు వేసి గెలిపించుకున్న వారికి అన్యాయం చేయకుండా అందరితో మమేకంగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే తన కర్తవ్యం గా భావించి పరిపాలన సాగిస్తానని తాను చేస్తున్నటువంటి అభివృద్ధి పనుల కోసం గ్రామ ప్రజల సహకారం ఉంటే గ్రామాన్ని మండలంలోని కాకుండా జిల్లాలో ప్రథమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్ది ప్రయత్నం చేస్తాను అని గ్రామంలోని ఎటువంటి అభివృద్ధి పనులు ఉన్న తన సొంత ఖర్చులతో పని చేయడానికి తాను వెనుకంజ వేయమని తెలియజేశారు తనకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఎల్లవేళలా సహకరించాలని కోరుతున్నాను ఈకార్యక్రమంలో సీనియర్ వార్డు సభ్యులు ఉప్పు నూతుల సత్య నారాయణ గౌడ్ శేఖర్ రెడ్డి మహెందర్ రెడ్డి గొల్ల కుమార్ దుర్గా రెడ్డి కుల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి డ్రాయర్ తో పరారీలో వార్డు నెంబర్

**అటక మీద దాగుడుమూతలు, అర్థం కాని అంతరార్థం**

**తెలంగాణ వార్డు నెంబర్, అంతర్రాష్ట్ర ఉపాధ్యాయురాలుతో అక్రమ సంబంధం**

**భార్యని స్థానిక పార్టీ ప్రోత్బలంతో భయభ్రాంతులకు గురి చేస్తున్న ఘనుడు**

**బాధితురాలు సమస్యను పట్టించుకోని అధికార యంత్రాంగం**

**నిరుత్సాహంతో బాలులు, సందిగ్ధంలో స్థానికులు**

**కుక్కునూరు మండలంలో అందరూ అంతేనా...?**


shutterstock.com · 2668099483

కొత్తగూడెం మార్చి 7 భారతీయ వెలుగు

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల విభాగంలో గెలుపొందిన వార్డు మెంబర్ అభ్యర్థి రాసలీలలు ప్రస్తుతం పునరావృతం అవుతున్నాయి,

బాధితురాలు స్వగ్రామము ఒక గ్రామం అయితే, జీవనోపాధి కోసం మరో గ్రామానికి తరలివచ్చిన కుటుంబం ప్రస్తుతం దీనసందిగ్ధంలో ఉండిపోయింది , వార్డు నెంబర్ గా విజయం సాధించిన అభ్యర్థి మాత్రం బాధితురాలి బాగోగులు చూసే స్థితిగతులను గాలికి వదిలేసి వేరొక మండలంలో జీవనం సాగిస్తా ఉండటం పలు అనుమానాలకు దారితీస్తుంది, అశ్వరావుపేట మండలంలోని కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా ములకలపల్లి లో జీవనం సాగిస్తూ, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయురాలతో ఏకంగా అక్రమ సంబంధం ఏర్పరుచుకోవడం భార్య గుండెల్లో గుణపం గుచ్చిన మాదిరిగా, బాధను దిగమింగుకొని బాధితురాలు కన్నీరు మున్నీరు అవుతుంది,

## జల్సాల రాయుడు

జల్సాలకు అలవలపడ్డ వార్డు నెంబర్ మాత్రం అవేవీ పట్టినట్లుగా అంతరాష్ట్ర ఉపాధ్యాయురాలతో ఏకంగా అక్రమ సంబంధం ఏర్పాటు చేసుకొని భార్య గోసను చీమైనా కొట్టినట్లుగా వ్యవహరించకుండా ప్రవర్తిస్తుండటం, ఇద్దరు చిన్నారులను భవిష్యత్తుపై వేటు పడే అవకాశం ఉందని స్థానిక ప్రజానీకం చర్చించుకుంటున్నారు,

## బాధితురాలికి అనుమానం ఆపై...!!

బాగోగులు చూడాల్సిన భర్త సాటిలైట్ నెట్వర్క్ కూడా అందనంత దూరంలో ఉన్న వార్డు నెంబర్ పై నిఘ పెడితే అసలు రహస్యం బట్టబయలైంది,

స్నేహితురాలి సహాయంతో కిరాయికి ఆటోను నిర్ణయించుకొని, అర్ధరాత్రి అంతర్ రాష్ట్రానికి బయలుదేరిన అభాగ్యురాలికి కన్నీరే మిగిలింది, కుక్కునూరు మండలానికి సంబంధించిన ఓ గ్రామంలో రాత్రివేళలా రహస్యంగా గ్రామంలో ఉపాధ్యాయురాలు స్వగృహంలోనే సహజీవనం చేస్తున్న ఇరువురిని చూసి బాధితురాలు గుండె చలించిపోయింది, ఎలాగైనా బుద్ధి చెప్పాలనుకున్న బాధితురాలు, ఇరువైపులా తలుపులు వేసి, మాట వేసుకు అక్కడే కూర్చుంది,

## కొద్దిసేపటి తర్వాత.....?

రహస్యంగా మాట్లాడుకుంటున్న విషయాలను పూర్తిగా గమనించిన తర్వాత బాధను, కోపాన్ని, ఉద్రేకాన్ని, ఆపుకోలేక తలుపులు బద్దలు కొట్టిన బాధితురాలు ను చూసి బట్టలు లేకుండా ఉన్న వార్డు నెంబరు అటక పైకి ఎక్కి ఊపిరి బిగబట్టి సంఘటన స్థలంలో లేని నిరూపించుకోవాలనుకున్నాడు,

కానీ ఊపిరాగిపోద్దేమో అన్న భయంతో ఊపిరి పీల్చుకున్న వార్డు నెంబరు స్వాసను గమనించిన బాధితురాలు ఒక్కసారి ఉద్రేఖానికి గురైంది,

## భయంతో పరార్...

అటక మీద దాక్కున్న వార్డు నెంబరు ఒక్కసారిగా కిందకి దూకి ఉపాధ్యాయురాలతో అక్రమ సంబంధం ఏర్పరచుకున్న గృహంలో తన భార్య ప్రత్యక్షమవడంతో భయంతో బట్టలు లేకుండానే కేవలం డ్రాయర్ తో అటవీ ప్రాంతంలోకి పరుగులు తీశాడు,

అర్ధరాత్రి డ్రాయర్ తో కేకలు పెడుతూ పరిగెడుతున్న వార్డు నెంబరు ను స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై సన్నివేశాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు, ఎందుకు పరిగెడుతున్నాడో తెలియక స్థానిక ప్రజానీకం అయోమయంలో ఉండిపోయారు,

## గతంలో ఫిర్యాదు కానీ నో రిజల్ట్

తన ఆకతాయి వేషాలపై గతంలో సంబంధిత స్థానిక ఠాణ లో ఫిర్యాదు చేసామని, ఎవరు కూడా న్యాయం చేయలేదని, ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుపై ఎందుకంత చిన్న చూపుని రాచూరుపల్లి గ్రామంలో కూడా ఇలాంటి సంఘటన గతంలో జరిగిందని, న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటుంది,

# విజయనగరం పట్టణంలో సంతోష్ నగర్ కాలనీలో బార్ ఢ రెస్టారెంట్ పై నిరసన సెగ

మెంటాడ భారతీయ వెలుగు

నగరంలోని వీటి అగ్రహారం సంతోష్ నగర్ ప్రాంతం సమీపంలో ఏర్పాటు చేయనున్న బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్సును వెంటనే రద్దు చేయాలని మహిళలు, స్థానికులు నిరసనలు వ్యక్తం చేశారు. బార్ ఎదురుగా బయటయించారు. బారును తొలగించాలని డౌన్ డౌన్ ఎక్సేంజ్ శాఖ, లైసెన్సును రద్దు చేయాలి అంటూ మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 150 కుటుంబాలు చెందిన వారందరూ నివసిస్తున్నామని, తమ ఇల్లు, పాఠశాలలు, దేవాలయాలు, హాస్పిటల్స్, అతి సమీపంలో బార్ ను ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. గతంలో ఈ బిల్డింగ్ లో వైన్ షాప్ నిర్వహించారని అప్పట్లో మందుబాబులు ఆగడాలు వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. అప్పటి బిల్డింగ్ ఓనర్ అయినటువంటి ఏ. నారాయణ మూర్తి రాజు అయినటువంటి పేరు గల వ్యక్తి సంతోష్ నగర్ లో ఎస్బిఐ ఎటిఎం ను ఆనుకొని ఉన్న వీధిలో సొంత గృహంలో డోర్ నెంబర్ 8-18-93కూ ఉన్నది అసెస్మెంట్ నెంబర్ 1093032979 అచట గతంలో మద్యం దుకాణం నిర్వహించియున్నాను. అయితే ఈ కారణంగా మీకు, స్థానికులకు అనేక రకములుగా ఇబ్బందులు పడుతున్నారని.



తెలియపరచితరని అయితే మీకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని. జీవితం లో ఎప్పుడూ కూడా నా బిల్డింగును వైన్ షాపులకు, బార్ ఢ రెస్టారెంట్ కు ఇవ్వనని పది రూపాయల బాండ్ పేపర్ పై రాసి ఇస్తున్నానని కాలనీవాసులకు అప్పట్లో తెలియజేశానని కాలనీ వాసులకు అప్పట్లో రాసి ఇచ్చానని తెలియజేశారు. కానీ ఇప్పుడు కొత్తగా బార్ ఢ రెస్టారెంట్ కు కొత్తగా అనుమతులు ఇవ్వడంతో ఈ బిల్డింగును బార్ఢ రెస్టారెంట్ కు ఇవ్వడం జరుగుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రస్తుతం బార్ తో పాటు రెస్టారెంట్ కూడా ఏర్పాటు చేస్తే విద్యార్థులు, మహిళలు, చిన్నారులు, భద్రత కరువు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ



నిబంధనల ప్రకారం జన సంచారం లేని చోట, జాతీయ రహదారి అర కిలోమీటర్ దూరంలో ఉండాలి కానీ న్యూ గ్రీన్ పార్క్ బార్ఢ రెస్టారెంట్ నేషనల్ హైవే ఆనుకొని ఉండటం వల్ల ట్రాఫిక్ కూడా అంతరాయం కలుగుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎక్స్చేంజ్ శాఖ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏర్పాటు చేసిన వైన్ షాప్ ఫలితంగా చైన్ స్నేచర్లు, గంజాయి, మద్యం సేవించిన వ్యక్తుల వల్ల నానా ఇబ్బందులు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. తక్షణం బార్ లైసెన్స్ ను రద్దు చేయాలని లేకుంటే ఆందోళన తీవ్రతం చేస్తామని ఎక్స్చేంజ్ అధికారులను హెచ్చరించారు

# 16 వ వార్డులో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత**

భారతీయ వెలుగు పరిగి





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు శాంతినగర్ కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ,మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ విశాల్,పురపాలక సంఘ కమిషనర్ వెంకటయ్య ,వార్డ్ ఆఫీసర్ తో కాలనీలో పర్యటించి వివిధ పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు.శాంతినగర్ కాలనీలో నాలా వద్ద చెట్లను తొలగించి జెసిబి తో చదును చేయడం జరిగింది.వీధి దీపాలను పరిశీలించి అవసరమైన చోట మరమ్మతులు చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... వార్డును అన్ని విధాలుగా అభివృద్ధిపరిచి సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.అందరి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, నాయకులు కుడుముల యాదయ్య,ఘని బాయ్,రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# హరిహర కళాభవన్‌లో యూరో కిడ్స్ చిన్నారుల ప్రతిభా ప్రదర్శన

**ఘనంగా ఓల్డ్ బోయిన్‌పల్లి యూరో కిడ్స్ స్కూల్ అనువల్ డే వేడుకలు.**

**తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.**

సికింద్రాబాద్ ()





సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఓల్డ్ బోయిన్‌పల్లి యూరో కిడ్స్ స్కూల్ వారి అనువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్కూల్ చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పాటలు, నృత్యాలు, చిన్న నాటికలు వంటి కార్యక్రమాల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మరియు అతిథులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు హాజరై పిల్లలను ప్రోత్సహించారు. చిన్నారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.స్కూల్ ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులు పిల్లలను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారుల మధ్య ఆనందభరిత వాతావరణంలో ముగిశాయి.

# పేదల భూములను తీసుకునే ప్రయత్నం చేసిన ఊరుకునే ప్రసక్తే లేదు



**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

భారతీయ వెలుగు పరిగి

పరిగి మండలం కల్లాపూర్, రాపోల్ గ్రామ భూ బాధితులకు అండగా ఉంటానాని ప్రజల కోసం ఎవరితో అయినా ప్రశ్నించడానికి సిద్ధంగా ఉంటానాని ప్రజల పక్షాన ఉండే ప్రభుత్వం ఈరోజు ప్రజల దగ్గర ఉన్న భూమిని దోచుకునే ఆలోచనలో ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేసినా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.భూ బాధితుల తరుపున ఎల్లవేళలా అండగా ఉంటానని బలవంతంగా భూములను తీసుకునే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు అని ప్రభుత్వానికి , అధికారులకు మహేష్ రెడ్డి ఏచ్చరించారు. పరిగి నియోజకవర్గ ప్రజలను కాపాడుకునే హక్కు నాకున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో అరవింద్ రావు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురేందర్, జగన్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**వార్డు కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్**



భారతీయ వెలుగు పరిగి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా పరిగి మున్సిపల్ 2 వార్డ్ మల్లెమోనీ గూడా గ్రామం స్కూల్ సమీపంలో రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులచే పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించిన వార్డ్ కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్.ఈకార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీను,డ్వాక్రా సంఘాల సభ్యురాలు ఆర్.పి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు సిరాజ్, ఎండి.బురాన్,ఇస్మాయిల్,రహీం, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా చెట్లు నరికేశారు

**ఆంధ్ర పోలీసులకు ఫిర్యాదు**

**మీడియా ముందు విలపించిన బాధితులు**



మెంటాడ భారతీయ వెలుగు

మండలంలోని పిట్టాడ పంచాయతీ వానిజ గ్రామంలోని తన తోటలోని విలువైన వృక్షసంపదను పిట్టాడ గ్రామానికి చెందిన యర్ర యస్వంత్ అనే వ్యక్తి అక్రమంగా నరికివేసి తనకు తీవ్ర నష్టం వాటిల్లేలా చేశారని చీపురువలస గ్రామానికి చెందినపట్టబోయిన బీమన్న దొర, ఎరుకులమ్మ శుక్రవారం ఆంధ్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు.శనివారం స్థానిక విలేకరుల ఎదుట వాపోయారు. తమ తోటను ఆనుకొనిఉన్న వేరే తోట యజమాని యర్ర యస్వంత్ దౌర్జన్యంగా చెట్లు నరికివేశారని, ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, తన అనుచరుడు అన్న ఉద్దేశ్యంతో తమ గోడును పట్టించుకోలేదని వాపోయారు. చెట్లు నరికివేతవల్ల చాలా నష్టం వాటిల్లిందని ఘొల్లుమన్నారు. పోలీసులు విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.లేదంటే కలెక్టర్ కు, ఎస్పీ కు పిర్యాదు చేస్తానని అన్నారు. గిరిజనుడునని చిన్నచూపు చూస్తున్నారని, తమకు న్యాయం జరిగేంతవరకు పోరాడతామణి అన్నారు.

# జాఫర్ పల్లి గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

**సర్పంచ్ మహేష్ కుమార్**

భారతీయ వెలుగు పరిగి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ ప్రణాళికలో భాగంగా పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో రెండో రోజు ప్రభుత్వ స్కూళ్ల దగ్గర, అంగన్వాడి స్కూల్, ప్రైమర్ స్కూల్ దగ్గర శానిటైజర్, పారిశుద్ధ పనులను సర్పంచ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు నెంబర్స్, వర్కర్స్ పాల్గొనడం జరిగింది.



# చింతకుంటపల్లిలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం...

**స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, మార్చి 07 భారతీయ వెలుగు**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా, కేశంపేట్ మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. షాద్‌నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా పనులను పర్యవేక్షించారు.

స్వయంగా రంగంలోకి ఎమ్మెల్యే

గ్రామస్తుల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను శుభ్రం చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం ఈ 99 రోజుల ప్రణాళికను రూపొందించిందని, ప్రజల భాగస్వామ్యంతోనే 'ప్రగతి' సాధ్యమవుతుందని పేర్కొన్నారు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు మరియు అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి చేరేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు

ఈ కార్యక్రమంలో

సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్

ఎంపీడీఓ రవి చంద్రకుమార్, ఎంపీవో కిష్టయ్య, గ్రామ సెక్రటరీ మురళి.

ఉపసర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు బైకని మల్లేష్ యాదవ్, పల్లెమోని కళమ్మ, గుండెల్ల జంగయ్య, వట్టెల మనీష, సల్మా బేగం, అనేమోని శివశంకర్, డోలా శంకర్.

గ్రామ యువత, మహిళలు మరియు స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# కొస్గి మండలంలో (ఎం ఎస్ ఎం ఈ)పరిశ్రమల విధానంపై అవగాహన కార్యక్రమం

**జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం**

**ఐపీఓ నర్సింగ్ రావు**

**నారాయణ పేట జిల్లా మార్చి 07,(భారతీయ వెలుగు):**

జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో కొస్గి మండలంలో పరిశ్రమల విధానంపై ఒకరోజు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ఎం ఎస్ ఎం ఈ సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,రాయితీలు,రుణ సదుపాయాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు ఐపీఓ



నర్సింగ్ రావు,లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్,కేంద్ర అభివృద్ధి మేనేజర్ పి.నవీన్ కుమార్ రెడ్డి,సహాయ మేనేజర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.వారు పరిశ్రమల స్థాపనకు అవసరమైన విధానాలు,బ్యాంకుల ద్వారా లభించే రుణ సదుపాయాలు మరియు యువతకు ఉన్న స్వయం ఉపాధి అవకాశాల గురించి వివరంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక యువత,మహిళా సంఘాల సభ్యులు,పారిశ్రామిక రంగంపై ఆసక్తి ఉన్న వారు పాల్గొని అధికారుల నుండి మార్గదర్శకాలను పొందారు. అధికారులు యువత పరిశ్రమల స్థాపన వైపు ముందుకు వచ్చి స్వయం ఉపాధి సాధించాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు మంచి స్పందన తెలియజేసి,ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల రంగంపై ప్రజలకు మంచి అవగాహన కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కి

**సమాచారమివ్వండి**

**ప్యారా లీగల్ వాలంటరీ ఏ.రూపిక.**

**నారాయణ పేట జిల్లా మార్చి 07,(భారతీయ వెలుగు):**

బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ ఏ.రూపిక అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యం లో న్యాయ విజ్ఞాన సదస్సు, బాల్య వివాహాలపై విద్యార్థులకు



అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివా హానికి చట్టబద్ధమైన వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు,అబ్బాయిలకు 21 సంవత్స రాలునిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని సూచించారు.ఈ వయసు రాకముందే పెళ్లి చేసు కోవడం చట్ట విరుద్ధం.సురక్షితం కాదని,ఇది అనేక సమస్యలైన మానసిక, శారీరిక ఆరోగ్యం కలలను సాకారం చేసుకోలేకపోవడం, నిరక్షరాస్యత నిరుద్యోగం పెరిగిపోవడం, కేరీర్ అంశాలు తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారి తీయవచ్చునని అన్నారు.మీ గ్రామంలోని పిల్లలు ఎవరైన చట్టబద్ధ వయసు రాకముందు పెళ్లికి ప్రయత్నిస్తున్నారని తెలిస్తే సమాచారం తెలియజేయాలని,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కు ఫోన్ చేయాలన్నారు.ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు,యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి వందనం: షాద్‌నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

**ముఖ్య అతిథిగా విశాల శ్రవణ్ రెడ్డి..**

**షాద్‌నగర్, మార్చి 07: భారతీయ వెలుగు**

షాద్ నగర్: ధైర్యం, ప్రేమానురాగాలకు ప్రతిరూపమైన మహిళలు సమాజానికి వెన్నెముక అని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భాగ్యనగర్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ జమాల్‌పూర్ సంతోషి బాయ్ చందు కూడా విశిష్ట అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జెడ్పిటిసి విశాల రెడ్డి మాట్లాడుతూ..

ముందుగా మహిళలు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ





నేటి తరుణంలో మహిళా సాధికారత, సమానత్వం మరియు సమన్యాయంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు స్వతహాగానే అసాధారణ శక్తిమంతులని, వారి బలం మరియు ధైర్యం కేవలం ఒక కుటుంబానికే పరిమితం కాకుండా సమాజానికి, దేశాభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం మహిళా





మూర్తులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు మరియు వారి తల్లులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. మహిళల గౌరవార్థం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## షాద్‌నగర్ మున్సిపాలిటీలో మహిళ దినోత్సవ వేడుకలు -- మహిళా సిబ్బందికి ఘన సన్మానం

**భారతీయ వెలుగు /షాద్ నగర్/ మార్చి 07:**

షాద్‌నగర్ పురపాలక సంఘంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో రెండవ రోజు కార్యక్రమం శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మున్సిపల్



కౌన్సిలర్లు, ఆర్‌పీలు. పారిశుధ్య కార్మికులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ



కౌన్సిలర్లు, మహిళ పారిశుధ్య కార్మికులు, ఆర్‌పీలు మరియు మహిళా అధికారులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో

# 8వ వార్డు విద్య అరణ్య పూరి హాస్టల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**భారతీయ వెలుగు పరిగి**

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల గడ్డ ఎనిమిదో వార్డుకు చెందిన ఎస్టి బాలికల హాస్టల్ విద్యా అరణ్యపూరి తుంకల గడ్డలో హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ విశాల్.కలెక్టర్ క్షేత్రస్థాయిలో హాస్టల్లో పాఠశాలను సందర్శించారు.ఇందులో భాగంగా హాస్టల్లో ఆహార నాణ్యత వసతులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి అధికారులను అప్రమత్తం చేశారు.హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వస్తువులు పౌష్టికాహారం అందించడంతోపాటు పారిశుద్ధ్యం పనులు మెరుగుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్,వార్డ్ కౌన్సిలర్ హబీబ్ ఉన్నిసా అయూబ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,కాలేజీ ప్రిన్సిపాల్, కాసిఫ్ ,అంజి, మొహమ్మద్,కాలనీవాసులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో పారిశుద్ధ పనులు



**వార్డు కౌన్సిలర్ బాదం అఖిల శ్రీనివాస్**

**భారతీయ వెలుగు పరిగి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ఎన్టీఆర్ కాలనీ మల్లెమొనిగూడ రోడ్ లో రోడ్డు కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తీయించి , మురుగు కాలువలను 17 వ వార్డు కౌన్సిలర్ బాదాం అఖిల శ్రీనివాస్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్జా,అనిల్ ,17వ వార్డు ఆఫీసర్ పారూక్ హుస్సేన్ ,డ్వాక్రా సంఘాల సభ్యులు,కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది .

# మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శాలువాతో సన్మానాలు



**7వ వార్డ్ కౌన్సిలర్ తుమ్మల బావి సునీత శశాంక్ రెడ్డి**

**భారతీయ వెలుగు పరిగి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 2 వ రోజు పరిగి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డ్ సుల్తాన్పూర్ కౌన్సిలర్ తుమ్మల బావి సునీత శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మహిళా ఉపాధ్యాయులకు,ఆశా వర్కర్లకు, అంగన్వాడి లకు ,డ్వాక్రా గ్రూప్ అధ్యక్షులకు,పారిశుద్ధ్య కార్మికురాలుకు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు బసవరాజ్, శోభన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట గ్రామ పంచాయతీ లో మహిళలకు హస్తకళల పై అవగాహన కార్యక్రమం

**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చి 7**


చేగుంట మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ,హస్తకళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల,ఆధ్వర్యంలో మహిళలకు హస్తకళల పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్తకళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల హాజరై మహిళలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తకళల అభివృద్ధి కోసం మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని







మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు, గ్రామాల్లో ముందుగా మహిళలకు ఉన్నటువంటి నైపుణ్యాన్ని బట్టి సర్వే నిర్వహించి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని హస్తకళల అభివృద్ధి కార్యాలయం ఢిల్లీలో ఉన్నదని రాష్ట్రంలో మొత్తం రెండు కార్యాలయాలు మాత్రమే ఉన్నాయని మెదక్ జిల్లాలో మొదటగా చేగుంట మండలం కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్, హస్తకలల అభివృద్ధి సంస్థ జిల్లా అధికారులు పరిదా సుల్తానా, లలిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# 'ప్రోటీన్'పై వ్యామోహమా ?!

కోవిడ్ తర్వాత ప్రోటీన్ పౌడర్లు, ఆహారంలో ప్రధాన భాగంగా మారాయి. 'ప్రోటీన్' ఈ మధ్య బాగా ప్రాచుర్యం పొందింది. షేక్స్, బార్స్, పౌడర్లు, టీ, కాఫీ... ఇలా పలు రూపాల్లో అందుబాటులోకి వచ్చింది. అలా సూపర్ మార్కెట్‌కు వెళ్లి షెల్ఫ్‌లను చూడండి.. మనం ప్రతిరోజూ వినియోగించే ఆహారపదార్థాల్లో కొన్ని 'హై-ప్రోటీన్' అని పేర్కొన్నవీ కనిపిస్తాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా ఎక్కువ ప్రోటీన్ పొందడానికి చిట్కాలు, ఉపాయాలను షేర్ చేస్తున్నారు. ప్రోటీన్ మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన పోషకం. ఇది కండరాలను బలంగా తయారుచేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. బరువు తగ్గడానికీ సహాయపడుతుంది. కానీ, ప్రోటీన్ పట్ల మనకున్న ఆసక్తి చాలాదూరం వెళ్లిపోయిందా? దీనిపై వ్యామోహంతో మనం మరో ముఖ్యమైన ఫైబర్ (పీచు పదార్థం)ను మరిచిపోయేలా చేస్తోందా? ఇదే ఇప్పుడు నిపుణులు ఆందోళనతో అడుగుతున్న ప్రశ్నలు.

'ప్రోటీన్ ఒక స్థూల పోషకం.. శరీరానికి చాలా ముఖ్యమైంది. శరీరాకృతిని చక్కగా తీర్చిదిద్దడంలో ప్రధానపాత్ర పోషిస్తుంది' అని సౌత్ వేల్స్ యూనివర్సిటీలో న్యూట్రిషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్మా బెకెట్ చెప్పారు. మనం ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తిన్నప్పుడు, మన జీర్ణవ్యవస్థలోని ఎంజైమ్‌లు ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేసి, అమైనో ఆమ్లాలుగా మార్చుతాయి. శరీరంలో ఈ అమైనో ఆమ్లాలు మళ్లీ కలిసి స్పెషల్ ప్రోటీన్లను ఏర్పరుస్తాయి. ఇవి కండరాలను మరమ్మతు చేయడానికి, కొత్త కణజాలాన్ని నిర్మించడానికి సహాయపడతాయి. మానవ శరీరంలో ప్రోటీన్లు 20,000 కంటే ఎక్కువగానే ఉంటాయి. అవి వివిధ రకాల విధులను నిర్వహిస్తాయి. శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకెళ్లే ఎర్రరక్త కణాల్లోని హిమోగ్లోబిన్ అనే ప్రోటీన్‌ను ఏర్పరుస్తాయి. రసాయనిక ప్రతిచర్యలను వేగవంతం చేయడానికి, కండరాలను నిర్మించడానికి, మరమ్మతు చేయడానికి, మన చర్మం, జుట్టులో కనిపించే కెరాటిన్ అనే పదార్థాన్ని ఉత్పత్తి చేయడానికి ఎంజైమ్‌లుగా కూడా పనిచేస్తాయి. తక్కువ కొవ్వు ఉండే మాంసం, గుడ్లు, బీన్స్, బఠానీలు,



పప్పుధాన్యాలు, నట్స్, పాలు, పెరుగు తదితర పాల ఉత్పత్తుల వంటి వివిధ రకాల ఆహార పదార్థాల నుంచి మనకు ప్రోటీన్ లభిస్తుంది.

### ఎంత అవసరం..

బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్ సిఫారసు ప్రకారం, రోజుకు యువత తమ శరీర బరువులో ప్రతి కిలోగ్రాముకు 0.75 గ్రాములు చొప్పున ప్రోటీన్ తీసుకోవాలి. సగటున ఇది మహిళలకు 45 గ్రాములు, పురుషులకు 55 గ్రాములు అవుతుంది. అయితే, ప్రోటీన్‌తో పాటు తీసుకోవాల్సిన ఇతర ముఖ్యమైన పోషకాలను విస్మరించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విస్మరిస్తే ఆరోగ్యానికి హానికరమని చెబుతున్నారు.

### ఎంత ముఖ్యమైనదంటే..

మన శరీరానికి పీచు పదార్థం (ఫైబర్) చాలా ముఖ్యమైందని నిపుణులు చెబుతున్నారు. విరోచనకారిగా పనిచేయడం ఫైబర్ విధుల్లో ఒకటి. ఇది పేగులను శుభ్రం చేయడానికి పనిచేస్తుంది. ఫైబర్ మన పేగులను క్రమం తప్పకుండా శుభ్రపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్‌ను పేగులలో ఉండే బ్యాక్టీరియా జీర్ణం చేసి, శరీరమంతా ఉండే వేడిని తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం గుండె జబ్బు, గుండెపోటు, టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ప్రజలు ఇప్పటికీ తగినంత ఫైబర్ తీసుకోవడం లేదు. ఫైబర్‌ను ఎక్కువగా తీసుకోవడమనే అలవాటును పెంచుకోవడానికి సమయం పడుతుంది. యూకే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి వ్యక్తి సమతుల్య ఆహారంలో భాగంగా రోజుకు 30 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి.

### ఎందుకంత ప్రాచుర్యం ?

ప్రజల్లో ప్రోటీన్ పట్ల ఆసక్తి పెరగడానికి కారణం దాని ఫలితాలు త్వరగా, స్పష్టంగా కనిపించడమేనని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. సౌందర్యం కోణంలో చూస్తే, తాము కోరుకున్న రీతిలో కండరాలను నిర్మించడంలో పురుషులకు ప్రోటీన్ ఉపకరిస్తుంది. తమ కండరాలను గొప్పగా చూపించాలనే కోరిక కూడా ఉంటుంది. వయసు పెరిగేకొద్దీ మహిళలు సహజంగానే కండరాల శక్తిని కోల్పోతుంటారు (సార్కోపెనియా). ఈ ప్రక్రియ మహిళలు, పురుషుల్లో కనిపిస్తుంది. కానీ మోనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ వేగంగా తగ్గిపోవడం వల్ల మహిళల్లో సార్కోపెనియా మరింత తీవ్రమవుతుంది. హార్మోన్ల మార్పులు ఎముకల బలాన్ని నేరుగా ప్రభావితం చేస్తాయి. కాబట్టి, మోనోపాజ్ తర్వాత మహిళలకు ఎముకల బలహీనత (ఆస్టియోపోరోసిస్) వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రోటీన్ సహాయపడవచ్చు. కానీ నిర్దేశించినంతే తీసుకోవాలిన నిపుణులు చెప్తున్నారు.



### 'హై-ప్రోటీన్' ఉత్పత్తులు తప్పుదారి పట్టిస్తున్నాయా ?

అధిక ప్రోటీన్ (హై-ప్రోటీన్) ఉత్పత్తులు చాలామటుకు తప్పుదారి పట్టించేవిగా ఉంటాయి. గతంలో అధిక కార్బోహైడ్రేట్ / జంక్ ఫుడ్‌గా పరిగణించిన ఉత్పత్తులకు స్పూన్ ప్రోటీన్ పౌడర్ జోడించి, దాన్ని "హెల్త్ ఫుడ్"గా ప్రదర్శించారు. ఇది కంపెనీలకు చాలా లాభదాయకం. ప్రపంచవ్యాప్తంగా ప్రోటీన్ పౌడర్ వినియోగం మార్కెట్ విలువ 2021లో సుమారు రూ.38,612 కోట్లు అని అంచనా. ఇది 2030 సంవత్సరం నాటికి సుమారు రూ.1,69,357 కోట్లకు చేరుతుందని ఒక అంచనా. ప్రతి పూట తీసుకునే భోజనంలో ప్రోటీన్ మొత్తాన్ని పెంచడానికి ప్రజలు ప్రయత్నిస్తున్నారు. 'ప్రోటీన్ మాక్సింగ్' అనే సోషల్ మీడియా ట్రెండ్ కూడా ఈ చర్చకు ఆజ్యం పోస్తోంది.

**ప్రపంచంలో ప్రోటీన్ పౌడర్ వినియోగం మార్కెట్ విలువ (అంచనా.. సుమారుగా) సంవత్సరం రూపాయలలో**
**2021 38,612 కోట్లు**
**2030 1,69,357 కోట్లు**

### సమతుల్య ఆహారమే అవసరం...

అవసరానికి మించి ఎక్కువగా ప్రోటీన్ జీర్ణం కావడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా, జంతు సంబంధిత ప్రోటీన్ అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. మూత్రపిండాల సమస్యతో ఉన్నవారికైతే, మరింత ముప్పు. అధిక ప్రోటీన్ ఎముకల ఆరోగ్యాన్నీ ప్రభావితం చేస్తుంది. ప్యాకేజ్డ్ ఫుడ్స్ నుంచి తీసుకుంటున్నారా అనేదీ ప్రజలు గమనించాలని నిపుణులు చెబుతున్నారు. మరీ ఎక్కువగా ప్రోటీన్ మీద మాత్రమే దృష్టిపెట్టడం వల్ల ఆరోగ్యానికి 'పెను ముప్పు' ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరించారు.

TGTEL/26/A0320



# కప్పు కొడితే.. మరో చరిత్రే!

ఒకే ఒక్క మ్యాచ్ గెలిస్తే చాలు.. చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. టీమ్ఇండియాతోపాటు కెప్టెన్ సూర్య కూడా అరుదైన రికార్డును ఖాతాలో వేసుకొనే సువర్ణావకాశం. అది సాధ్యం కావాలంటే మాత్రం అహ్మదాబాద్‌లో కివీస్ అనే అడ్డంకిని అధిగమించాల్సిందే. టీ20 ప్రపంచ కప్ 2026 మెగా టోర్నీ 'ఫైనల్'కు చేరుకుంది. టైటిల్ కోసం టీమ్ఇండియా - న్యూజిలాండ్ జట్లు సిద్ధం. అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎందుకంటే ఈ పిచ్ భారత జట్టుకు కొరకరాని కొయ్యగా మారింది. గత వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లోనూ చేదు అనుభవం ఎదురైంది. అప్పటి వరకూ అజేయంగా వచ్చిన మనకు 'ఫైనల్'లో మాత్రం ఎదురుదెబ్బ తగిలింది. పొట్టి కప్‌లోనూ సూపర్-8 మ్యాచ్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఆ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ఫైనల్‌లో బరిలోకి దిగాల్సిన సమయమిదే. ఇందులో గెలిస్తే అత్యధిక సార్లు టీ20 ప్రపంచ కప్‌ను నెగ్గిన తొలి జట్టుగా టీమ్ఇండియా నిలుస్తుంది. ఇప్పటి వరకు భారత్ మూడుసార్లు ఫైనల్‌కు చేరుకొని.. రెండుసార్లు ఛాంపియన్‌గా అవతరించిన సంగతి తెలిసిందే. గత తొమ్మిది ఎడిషన్లలో భారత్, వెస్టిండీస్, ఇంగ్లాండ్ మాత్రమే రెండేసి సార్లు చొప్పున విజేతగా నిలిచాయి. శ్రీలంక, పాకిస్థాన్, ఆస్ట్రేలియా ఒక్కోసారి సొంతం చేసుకున్నాయి. ఈసారి నెగ్గితే.. మూడో కప్ టీమ్ఇండియా ఖాతాలో పడినట్లు అవుతుంది.

## గత ఫైనల్స్‌లో ఏం జరిగిందంటే?

తొలిసారి 2007లో పాకిస్థాన్‌తో భారత్ ఫైనల్‌లో తలపడింది. ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ (75) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 158 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన పాక్‌ను 152 రన్స్‌కే కట్టడి చేసి భారత్ విజయం సాధించింది.

రెండోసారి భారత్ ఫైనల్‌కు చేరింది 2014 ఎడిషన్‌లోనే. విరాట్ కోహ్లి (77) దూకుడుగా ఆడినప్పటికీ భారత్ 130/4 స్కోరు మాత్రమే చేయగలిగింది. అనంతరం ఛేదనలో శ్రీలంక 17.5 ఓవర్లలో టార్గెట్‌ను పూర్తి చేసి విజేతగా నిలిచింది.

పదేళ్ల తర్వాత భారత్ రోహిత్ సారథ్యంలో టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఛాంపియన్‌గా అవతరించింది. మరోసారి కోహ్లి (76) దూకుడుగా ఆడటంతో దక్షిణాఫ్రికాకు 177 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. బుమ్రా (2/18) రాణించాడు. ఆఖరి ఓవర్‌ను హార్దిక్ పాండ్య కట్టుదిట్టంగా సంధించాడు. డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను ప్రస్తుత కెప్టెన్ సూర్య అద్భుతంగా ఒడిసిపట్టి.. టైటిల్ దక్కడంలో కీలక పాత్ర పోషించారు.



## ధోనీ సరసన సూర్య చేరొచ్చు..

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ తొలిసారి విజేతగా నిలిచింది. ఐసీసీ 2007లో తొలిసారి టీ20 ప్రపంచ కప్‌ను నిర్వహించింది. అరంగేట్ర ట్రోఫీనే ఎలాంటి అంచనాల్లేకుండా టీమ్ఇండియా సొంతం చేసుకుంది. ధోనీ మొదటిసారి సారథ్యం వహించి జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా టీమ్ఇండియాకు టైటిల్‌ను అందిస్తే ధోనీ సరసన చేరతాడు. మెగా టోర్నీ బరిలోకి దిగి తొలిసారి కెప్టెన్సీలో టైటిల్‌ను అందించినవాడిగా సూర్య ఘనత సాధిస్తాడు. రోహిత్ శర్మ నాయకత్వంలోనూ భారత్ 2024 టీ20 ప్రపంచ కప్ టైటిల్ విజేతగా నిలిచింది. అయితే, అంతకుముందు 2022 టోర్నీలోనూ టీమ్ఇండియాకు రోహిత్ కెప్టెన్‌గా ఉన్నాడు. సెమీస్‌లోనూ ఇంటిముఖం పట్టింది. ఇక్కడ మరొక విషయంలోనూ భారత్ ఘనత సాధించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఆతిథ్య దేశం కప్ నెగ్గిన చరిత్ర టీ20 ప్రపంచ కప్‌నకు లేదు. ఆ

# దుబాయ్‌లో బంగారంపై రాయితీ

## ఇవీ కారణాలు

అంతర్జాతీయంగా లోహం రూపంలో బంగారం వ్యాపారానికి దుబాయ్ కేంద్రంగా ఉంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లోనూ దాడులు చోటుచేసుకుంటున్నాయి. ఫలితంగా విమాన సర్వీసులు అరకొరగా నడుస్తున్నాయి. అందువల్ల దుబాయ్ నుంచి బంగారాన్ని వివిధ దేశాలకు డెలివరీ చేయడానికి ఆటంకాలేర్పడుతున్నాయి. ఫలితంగా కొత్త ఆర్డర్లు ఇచ్చేందుకు కొనుగోలుదార్లు (బులియన్ వ్యాపారులు/సంస్థలు) ముందుకు రావడం లేదు. డెలివరీ వ్యయాలు - బీమా ఖర్చులు గణనీయంగా పెరగడంతో పాటు, సమయానికి సరకు చేరుతుందన్న నమ్మకం కొరవడటమే ఇందుకు కారణం. బంగారంపై పెట్టిన పెట్టుబడులను దీర్ఘకాలం వృథాగా ఉంచడం ఇష్టం లేకే, దుబాయ్ వ్యాపారులు అంతర్జాతీయ ధర కంటే తక్కువకే అమ్మేందుకు సుముఖత చూపుతున్నారు. ఈ వారంలో కొన్ని డెలివరీలు తరలిపోయినా, శుక్రవారం కూడా పెద్దమొత్తంలో నిల్వలు దుబాయ్‌లో ఉండిపోయినట్లు సమాచారం.

పండగలు-ప్రత్యేక సందర్భాల్లో సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, దుస్తుల వంటివి రాయితీపై అమ్మడం చూస్తుంటాం. అయితే ఇరాన్ యుద్ధం ఫలితంగా విమానాలు - నౌకా రవాణాకు ఆటంకం ఏర్పడిన నేపథ్యంలో, దుబాయ్‌లో బంగారాన్ని కూడా రాయితీపై అమ్మేస్తున్నారు. అధిక వ్యయాలకు తోడు డెలివరీల్లో అనిశ్చితి వల్ల కొనుగోలుదార్లు వెనుకడుగు వేస్తుండటమే ఈ పరిస్థితికి కారణం. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధరపై 30 డాలర్ల (రూ.2,700కు పైగా) వరకు తక్కువకే ఇచ్చేస్తున్నారని సమాచారం. దుబాయ్ నుంచి కొన్ని బంగారం డెలివరీలు అవుతున్నా, మరికొన్ని ఆలస్యం అవుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర శుక్రవారం 5147 డాలర్ల వద్ద ఉంది.



## పసిడి తరలింపు ఇలా

ప్రయాణికుల విమానాల్లోనే సరకు తరలింపునకు ఉండే చోటులోనే, సురక్షితంగా పసిడిని కూడా పంపుతుంటారు. యూఏఈ విమానాల రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతున్నా కూడా, సౌదీ అరేబియా - ఒమన్ దేశాల విమానాశ్రయాలకు పంపి, అక్కడ నుంచి వివిధ దేశాలకు బంగారం తరలించేందుకు ట్రేడర్లు - రవాణా సంస్థలు విముఖత చూపుతున్నాయి. బంగారం ధర ఔన్సు 5,100 డాలర్లకు మించి ఉన్న నేపథ్యంలో, దేశాల సరిహద్దులను దాటించేందుకు అవరోధాలు ఏర్పడుతుండటమే ఇందుకు కారణం.



## దేశీయంగా గిరాకీ అరకొరగానే

యూఏఈ నుంచి డెలివరీలు స్తంభించడం లేదా ఆలస్యం అవుతున్నాయి. ఇందువల్ల స్వల్పకాలానికి మనదేశానికి వచ్చే బంగారం తక్కువగానే ఉంటుందని పరిశోధనా సంస్థ ఆగ్‌మాంట్ ఎంటర్‌ప్రైజెస్ అధిపతి రెనీషా ఛైనాని తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా పసిడికి గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నందున, మనదేశం నుంచి ఆర్డర్లు పెట్టిన వారు కూడా వేచిచూసేందుకు ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. జనవరిలో అధికంగా బంగారం దేశంలోకి దిగుమతి అయినందున, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించారు. గనుల నుంచి పసిడి రిఫైనరీలకు వచ్చే ముడి బంగారం లభ్యత తగ్గుతోంది. దేశీయ అతిపెద్ద లోహ రిఫైనరీ ఎంఎంటీసీ-పాంప్‌నకు పశ్చిమాసియా గనుల నుంచి 10% బంగారం దొరె వస్తుంటుంది. ఇందులోనూ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. యుద్ధం ప్రారంభమయ్యాక, ఇతర ప్రాంతాల నుంచి సరఫరా వ్యయాలు కూడా 60-70% అధికమయ్యాయని ఎంఎంటీసీ-పాంప్ ఎండీ సుమిత్ గుహ వెల్లడించారు.

## దేశీయంగా గిరాకీ అరకొరగానే

యూఏఈ నుంచి డెలివరీలు స్తంభించడం లేదా ఆలస్యం అవుతున్నాయి. ఇందువల్ల స్వల్పకాలానికి మనదేశానికి వచ్చే బంగారం తక్కువగానే ఉంటుందని పరిశోధనా సంస్థ ఆగ్‌మాంట్ ఎంటర్‌ప్రైజెస్ అధిపతి రెనీషా ఛైనాని తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా పసిడికి గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నందున, మనదేశం నుంచి ఆర్డర్లు పెట్టిన వారు కూడా వేచిచూసేందుకు ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. జనవరిలో అధికంగా బంగారం దేశంలోకి దిగుమతి అయినందున, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించారు. గనుల నుంచి పసిడి రిఫైనరీలకు వచ్చే ముడి బంగారం లభ్యత తగ్గుతోంది. దేశీయ అతిపెద్ద లోహ రిఫైనరీ ఎంఎంటీసీ-పాంప్‌నకు పశ్చిమాసియా గనుల నుంచి 10% బంగారం దొరె వస్తుంటుంది. ఇందులోనూ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. యుద్ధం ప్రారంభమయ్యాక, ఇతర ప్రాంతాల నుంచి సరఫరా వ్యయాలు కూడా 60-70% అధికమయ్యాయని ఎంఎంటీసీ-పాంప్ ఎండీ సుమిత్ గుహ వెల్లడించారు.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131